


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 61 | కర్నూలు | గురువారం 09-04-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi



## రెండు రాష్ట్రాల సీఎంలు....

# హోంగార్డుల కన్నీటి గాథలు వినండి

### మా డ్యూటీలు ఇక్కడ.. మా కుటుంబాలు అక్కడ..!
### తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో పనిచేస్తున్న హోం గార్డులను సొంత రాష్ట్రాలకు బదిలీ కోసం వేడుకోలు
### రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు, డీజీపీలకు విన్నపాలు









హైదరాబాద్, ఏప్రిల్ 8 (శ్రీచక్ర ప్రతినిధి) : రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలకు ఆంధ్రా స్థానికత గల హోంగార్డుల ఆంధ్ర బదిలీకి సమ ఆలోచనలు చేసి ఎక్కడి రాష్ట్రల వారిని అక్కడికి బదిలీలు చేయాలని ఇటు తెలంగాణ, అటు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలకు హోంగార్డులు వేడుకుంటున్నారు. డ్యూటీలు ఇక్కడ, ఫ్యామిలీలుఅక్కడఉండడంతోహోంగార్డులుడ్యూటీలుచేస్తూ సతమతమవుతున్నారు.అదేవిధంగాఆంధ్రప్రదేశ్ స్థానికతకు చెంది తెలంగాణాలో పనిచేస్తున్న హోం గార్డులను సొంత రాష్ట్రానికి బదిలీ చేసేలా ఏపీ అదేవిధంగా, ఏపీలో డ్యూటీలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర హోంగార్డులను తెలంగాణకు పంపియాలని ఇరు రెండు రాష్ట్రాల ప్రభుత్వాలను హోంగార్డులు వేడుకుంటున్నారు.అంతేకాకుండాఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హోం గార్డు ఉద్యోగాలకు సెలక్ట్ అయ్యామని రాష్ట్రవిభజన జూన్,2014జరిగినతరువాత మేము తెలంగాణలో ఉండిపోవలసి వచ్చిందని హోంగార్డులు వివరించారు. అన్ని ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులను వారి స్థానికత ప్రకారం మార్చడం జరిగిందని, కాని హోంగార్డులను మార్చలేదని, హోంగార్డులు ఆవేదన చెందుతున్నారు. మా కుటుంబాలు ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి, దీని వల్లన మేము ఉద్యోగం చేయాలంటే కన్నీటి గాథలువినిపిస్తున్నారు.తెలంగాణలోదాదాపుగా 200 మంది హోంగార్డులు ఉన్నారు. అదేవిధంగా ఆంధ్రలో కూడా దాదాపు 200 మంది తెలంగాణ వాళ్ళు ఉన్నారు.డ్యూటీలు అక్కడ కుటుంబాలు ఇక్కడ ఉండటం వలన మానసికంగా, కుటంబపరంగా, డ్యూటీకి రవాటానికి రవాణాపరంగా, ఆర్థికంగా పలుసమస్యలతోఇబ్బందులు పడుతున్నాము. మా తల్లితండ్రులు వృద్ధాప్యంలో ఉండంటం వలన మేము వారిని చూసుకోలేకపోతున్నాము అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన మేము తెలంగాణలో ఉంటున్నాము. మాలో కొంతమంది పిల్లలు తెలంగాణలో చదువుతున్నారు. భవిష్యత్తులోవాళ్ళు ఆంధ్రప్రదేశ్ స్థానికతను కోల్పోవాల్సిన ఇబ్బందులు కలుగుతున్నాయి. కాబట్టి మేము వేడుకుంటున్నాం అని ఆంధ్ర స్థానిక కలిగిన హోంగార్డ్స్ సంఘం కూడా ఇటీవల ప్రభుత్వానికి విన్నపాన్ని మీడియా,పత్రికల ద్వారా తెలియజేయడం కూడా జరిగిందన్నారు. ఇంత సున్నితమైన అంశాన్ని కొన్ని తరాలుగానున్న స్థానికతను కోల్పోయే అంతటి పరిస్థితిని ప్రభుత్వాలు తీసుకొని రావడం సరైనది కాదని మేధావులు, ప్రజా సంఘాలు అభిప్రాయపడుతున్న తరుణంలో ఇటువంటి స్వల్ప విషయాలపై ప్రభుత్వాలు తీరు విస్మయాన్ని కలిగిస్తుందని పరిశీలకులు అభిప్రాయపడుతున్న తరుణంలో తక్షణమే రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై దృష్టి సారించి అల్పాదాయ ఉద్యోగులుగా శాశ్వత సేవలు అందిస్తున్న హోంగార్డ్స్ ఉద్యోగాలను పూర్తి స్థాయిలో న్యాయం చేయవలసిన ఆవశ్యకత లేకపోలేదని న్యాయవాదులు ఇప్పుడు స్కూల్లో స్టార్ట్ అయితే మాకు స్కూల్లో స్టార్ట్ అటు ఇటు కాకుండా పోతాం ఈ స్కూల్ ఓపెన్ అయ్యే లోపల మాకు న్యాయం జరపాలని ఎంతోమంది ఆఫీసులను ఎంతోమంది ప్రజాప్రతినిధులను కలసిన ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. కావున ఇప్పటికైనా రెండు రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తక్షణమే ఈ సున్నితమైన అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి న్యాయం చేస్తుందని హోగార్డులు వేడుకుంటునన్నారు.

### ఖరీఫ్ సీజన్‌లో న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,534 కోట్లు..

# కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం



న్యూఢిల్లీ:(శ్రీచక్ర) ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారంనాడు జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,533.81 కోట్లు కేటాయించారు. ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025 ఖరీఫ్ బడ్జెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది.కాగా, జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్ కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది.రాజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ రిఫైనర్ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది-కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

# అమరావతిలో రూ.2,534 కోట్లతో కేంద్రం భారీ నిర్మాణాలు


న్యూఢిల్లీ/అమరావతి, ఏప్రిల్ 8(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రూ.2,534 కోట్లతో అమరావతిలో కేంద్రం భారీ నిర్మాణాలను చేపట్టనుంది. అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. అమరావతిలో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్(అఊా) నిర్మాణం కోసం రూ.1,299.08 కోట్లు, నివాస సముదాయాల ఏర్పాటు కోసం రూ.1,234.91 కోట్లతో కూడిన పీఐబీ మెమోరాండం సిద్ధమైంది. ఈ ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగాలంటే కేబినెట్ సెక్రటేరియట్ వద్ద పెండింగ్‌లో ఉన్న ఫైల్‌కు క్లియరెన్స్ రావాల్సి ఉంది.అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ వెలువడిన గెజిట్ నోటిఫికేషన్‌ను ఏపీ అధికారులు ఇప్పటికే కేబినెట్ సెక్రటేరియట్‌కు సమర్పించారు. వచ్చే కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు అనుమతి లభించే అవకాశం ఉంది. ప్రాజెక్టు తదుపరి అనుమతులకు కీలకమైన కేబినెట్ సెక్రటేరియట్ క్లియరెన్స్ మాత్రమే పెండింగ్ ఉంది. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన ఫైల్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆమోదం తెలిపారు.అమరావతిలో కేంద్ర నిర్మాణాల కోసం మొత్తం 22.53 ఎకరాల భూమిని కేటాయించారు. సీపీడబ్ల్యూడీ కోసం 22.53 ఎకరాల భూమిని ఏపీ ప్రభుత్వం ఆఫర్ చేసింది. ఇందులో 5.53 ఎకరాలు సెక్రటేరియట్ నిర్మాణానికి, 17 ఎకరాలు నివాస సముదాయాల ఏర్పాటుకు కేటాయించారు. కేబినెట్ సెక్రటేరియట్ నుంచి క్లియరెన్స్ వచ్చిన వెంటనే అమరావతిలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులు మరింత వేగవంతమయ్యే అవకాశం ఉంది.



# పటిష్టంగా రహదారుల నిర్మాణం




అమరావతి,ఏప్రిల్8(శ్రీచక్ర) రాష్ట్రంలో ఉన్న 45 వేల కిలోమీటర్ల పైచిలుకు రహదారుల నిర్వహణ పటిష్ఠంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. వివిధ ప్రాంతాల్లో భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేసి దాని ఆధారంగా రహదారుల నిర్మాణం జరగాలని సూచించారు. రహదారులు, భవనాలు, రవాణాశాఖపై సచివాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులు, అధికారులతో సీఎం చర్చించారు. ప్రధానంగా రాష్ట్రంలో రహదారుల నిర్వహణ, పాత్ హోల్ ఫ్రీ రహదారులు, ఈవీ బస్సుల వినియోగంపై సమీక్షలో చర్చి ంచారు. ఈ సమీక్షకు మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసు్ బహ్మణ్యం తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు. మెరుగైన రహదారుల ద్వారా ప్రజలకు మౌలిక సదుపాయాలు అందుబా టులోకి రావాలని పేర్కొన్నా రు. అతి తక్కువ వ్యయానికే ప్రజా రవాణా జరిగేలా ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం చంద్ర బాబు ఆదేశించారు. ఇదిలావుంటే ఇటీవల తరచూ ప్రమాదాలకు గురవుతూ... ప్రజల ప్రాణాలను బలిగొంటున్న స్లీపర్ బస్సులను అవసరమైతే భవిష్యత్తులో రద్దుచేస్తామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే దీనిపై కేంద్రాన్ని సంప్రదించామని పేర్కొన్నారు. 'ప్రయాణించే రెండు ప్రాంతాల మధ్య దూరాన్ని లెక్కించి బస్సు గమ్యస్థానం చేరాల్సిన సమయాన్ని నిర్దేశిస్తారం. అంతకంటే ముందే వెళ్తే బస్సును సిటీలోకి అనుమతించబోం. 300 కి.మీ., అంతకంటే ఎక్కువ దూరం ప్రయాణించే ప్రైవేటు బస్సుల్లో ఇద్దరు డ్రైవర్లు ఉండాల్సిందే. రాత్రిపూట డ్రైవర్ నిద్రపోయేందుకు ఒక సీటు కేటాయించాలి. ఈ విషయాలను ప్రైవేటు బస్సు యాజమాన్యాలకు స్పష్టం చేశాం' అని మంత్రి వెల్లడించారు. బస్సు ప్రమాదాల నియంత్రణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం మంగళవారం సచివాలయంలో సమీక్షించింది. రహదారుల వెంబడి స్పీడ్ గన్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటికే రూ.40 కోట్లు మంజూరుచేసింది. డ్రైవర్‌ను, ఎదురుగా వచ్చే వాహన కదలికల్ని అంచనా వేసేలా ప్రతి బస్సులో రెండు కెమెరాలు ఏర్పాటుచేయాలని ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలను ఆదేశించాం' అని వివరించారు. 'కర్నూలు, మారేడుమిల్లి, మార్కాపురం బస్సు ప్రమాదాలకు మానవ తప్పిదమే కారణమని తేలింది.




## సంపాదకీయం

# హస్తినకు దీదీ...

ఈ దేశంలో మహిళా ప్రధానమంత్రిగా ఏకైక నాయకురాలు శ్ ఇందిరా గాంధీ ఉండేవారు. ఆమె ఐరన్ లేడీగా బలమైన ముద్ర వేసుకున్నారు. పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ మరోసారి అధికారంలోకి తీసుకురావాలని మమతా బెనర్జీ కాళ్లకు చక్రాలు కట్టుకొని తిరుగుతున్నారు. ఆమెను ఎలాగైనా అధికారంలో నుంచి దించి కాషాయపు జెండా ఎగరేయాలని బీజేపీ ప్రతి వ్యూహాలతో ప్రయత్నాలు చేస్తోంది1966 నుంచి 1977 దాకా ఏకంగా 11 ఏళ్ళ పాటు కంటిన్యూస్ గా దేశాన్ని పాలించిన ఇందిర బలమైన నాయకురాలిగా జాతీయంగా అంతర్జాతీయంగా ఎదిగారు. ఇక 1980 నుంచి 1984లో మరణించేంతవరకు మరో అయిదేళ్ల పాటు ప్రధానిగా పాలించారు. మొత్తంగా 16 ఏళ్ల పాటు దేశాన్ని ఇందిరాగాంధీ ఏలారు. ఆమె తరువాత మరో మహిళ ఈ దేశంలో ప్రధాని పీఠం ఎక్కలేదు. అయితే ఇపుడు ఒక మహిళా నేత పేరు ఈ పదవి కోసం గట్టిగా వినిపిస్తోంది. ఆమె ఎవరో కాదు బెంగాల్ ప్రజల చేత దీదీ అని పిలిపించుకుని ముమ్మారు పశ్చిన బెంగాల్ కి ముఖ్యమంత్రిగా పనిచేసి వరుసగా నాలుగవ సారి గెలిచి రికార్డు బద్దలు కొట్టాలని చూస్తున్న తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ. బెంగాల్ లో ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తృణమూల్ కాంగ్రెస్ కీలక నేత అభిషేక్ బెనర్జీ ఒక సభలో మాట్లాడుతూ పాకిస్తాన్ ని ఉద్దేశించి హెచ్చరికలు జారీ చేశారు. కోల్ కటా మీదకు వస్తామని ఇళ్లలో దాడి చేస్తామని పాక్ పాలకులు అంటున్నారని కానీ తామే పాకిస్తాన్ మీదకు వెళ్ళి వారి సంగతి తేలుస్తామని వార్నింగ్ ఇచ్చారు. మమతా బెనర్జీ ఇండియా కూటమి తరపున కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత ఇది తప్పకుండా జరుగుతుందని ఆయన స్పష్టంగా చెప్పారు. దీనిని బట్టి చూసిన వారు మమత ఇండియా కూటమి తరపున ప్రధాని అభ్యర్థిగా ముందుకు వస్తున్నారా అన్న చర్చిస్తున్నారు.మూడు సార్లు బెంగాల్ సీఎం గా ఉన్న మమత 2026 ఎన్నికల్లో కనుక గెలిస్తే 2029 నాటికి ఆమె జాతీయ రాజకీయాల్లోకి వస్తారు అన్న చర్చ సాగుతోంది. మమత చూపు అపుడు ఢిల్లీ మీదనే ఉంటుందని అంటున్నారు. ఆ మాటకు వస్తే చాలా కాలంగా మమత జాతీయ రాజకీయల మీద ఆసక్తిగా ఉన్నారని అంటున్నారు. ఇక ఇండియా కూటమిలో కాంగ్రెస్ పెద్ద పార్టీగా ఉంది. ఆ తరువాత తృణమూల్ కాంగ్రెస్ ఉంటుంది. అందులో మరో బలమైన పార్టీగా డీఎంకే ఉన్నా కూడా సీనియారిటీ అనుభవం అన్నీ కలసి మమత ఇండియా కూటమి నాయకత్వాన్ని కోరుకుంటారు అని అంటున్నారు. బెంగాల్ లో విజయం తరువాత ఆమె ఇండియా కూటమి బాధ్యతలు తీసుకుని మోడీ సర్కార్ మీద గట్టిగా పోరాడుతారు అని అంటున్న ఇక మహిళా రిజర్వేషన్ అన్నది 2029 ఎన్నికల్లో గెలిచేందుకు తమ పార్టీకి ట్రంప్ కార్డు అవుతుందని బీజేపీ భావిస్తోంది కానీ అదే సమయంలో దేశంలో లోక్ సభ సీట్లు 840 దాకా పెరిగితే మాత్రం అందులో మూడవ వంతు మహిళా ఎంపీలే ఉంటారు అన్నది మరచిపోరారు. అలా లెక్క తీస్తే 280 దాకా ఎంపీ సీట్లు మహిళలకు దఖలు పడతాయి. దాంతో మహిళలు కూడా ప్రధాని పీఠం మీద గురి పెట్టేందుకు అవకాశాలు అధికం అవుతాయని అంటున్నారు. ఇక ఇండియా కూటమిలో కాంగ్రెస్ పార్టీ ఉన్నా కూడా లీడ్ తీసుకుని బీజేపీ మీద పోరాటానికి మమత సిద్ధం అవుతారు అని అంటున్నారు. ఇండియా కూటమి నుంచి రేసులో : ఆ విధంగా డైనమిక్ లీడర్ షిప్ ని ఆమె ఇస్తారని తృణమూల్ కాంగ్రెస్ వర్గాలు అంటున్నారు. 292 సీట్లు ఉన్న పశ్చిమబెంగాల్‌లో మాట్రిజ్ ఓ సర్వే నిర్వహించింది. ఇందులో ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇక్కడ పోటీ అంచనాలు అందనంతగా ఉంది. తాజా సర్వేలో పార్టీలే షేక్ అయ్యే అభిప్రాయాలు ప్రజలు చెప్పారు. ఈ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ 43 శాతం ఓట్లతో 140 నుంచి 160 సీట్లను గెలుచుకోగలదు. ప్రతిపక్ష భారతీయ జనతాపార్టీ 41 శాతం ఓట్లతో 130 నుంచి 150 సీట్ల గెలుచుకుంటుంది. రాష్ట్రంలోని ఇతర పార్టీలు 16 శాతం ఓట్లతో 8 నుంచి 16 సీట్లు గెలుచుకోగలవు. పశ్చిమ బెంగాల్‌లో 148 సీట్లు గెలుచుకున్న పార్టీ అధికారంలోకి వస్తుంది. ఈ అభిప్రాయ సేకరణలో టీఎంసీకి 2 శాతం స్వల్ప ఆధిక్యం ఉన్నప్పటికీ ఈ తేడా చాలా తక్కువగా ఉండటంతో ఎన్నికల చిత్రం ఏ క్షణంలోనైనా మారిపోవచ్చు. మమత తరువాత కీలక హోదాలో పార్టీలో ఉన్న అభిషేక్ బెనర్జీ ఈ వ్యాఖ్యలు చేశారు అంటే మమత కచ్చితంగా కాబోయే ప్రధానిగా ఇండియా కూటమి నుంచి రేసులో ఉంటారు అన్నది స్పష్టం అవుతోంది. ఇతర ప్రాంతీయ పార్టీల మద్దతు ఉంటే ఇండియా కూటమి సారధ్యం ఆమెకు దక్కడం కూడా కష్టమేమీ కాదు, మొత్తానికి ఇవన్నీ ఆలోచించే అభిషేక్ బెనర్జీ ఈ కామెంట్స్ చేసి ఉంటారని అంటున్నారు.

## ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీపై కర్నూలు నాల్గోవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి





కల్లూరు, ఏప్రిల్ 8 (శ్రీచక్ర): వైయస్ఆర్‌సీపీ మనోభావాల్ని దెబ్బతీసేలా.. మహిళలను కించపరిచేలా వార్త రాసిన రాధాకృష్ణపై చర్యలు తీసుకోవాలని వైయస్ఆర్‌సీపీ నేతలు, మహిళలు బుధవారం కర్నూలు 4వ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూంఃఔ ఆంధ్రజ్యోతి టెలివిజన్ ఛానల్‌లో ఈనెల 04న తేదీన ప్రసారమైన "వీకెండ్ కామెంట్ బై ఆర్కే" కార్యక్రమంలో చేసిన అత్యంత అవమానకర, దూషణాత్మక, అసత్య మరియు దురుద్దేశపూర్వక వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలు ప్రసారం కాగా వాటిని యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాల లో చూడడం ద్వారా నాకు తెలిసినది కావున సదరు సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనినాలుగోపట్టణపోలీస్‌వారికివిజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారిని మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని, పూర్తిగా ఆధారరహితమైన, అసత్యమైన మరియు దూషణాత్మక వ్యాఖ్యలు చేయబడ్డాయి. ఈ ప్రసారం బాధ్యతాయుతమైన జర్నలిజం ప్రమాణాలకు విరుద్ధంగా ఉండి, ప్రజల్లో తప్పుదారి పట్టించే విధంగా మరియు వ్యక్తుల గౌరవాన్ని దెబ్బతీయడానికి ఉద్దేశపూర్వకంగా రూపొందించబడినదని స్పష్టంగా తెలుస్తుంది అని తెలిపారు. అదే విధంగా అత్యంత అవమానకరమైన మరియు సామాజికంగా అసహ్యకరమైన వ్యాఖ్యలు చేయడం ద్వారా వ్యక్తిగత గౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీయడం జరిగింది. ప్రత్యేకంగా మహిళలను అవమానకరంగా, అసభ్యంగా మరియు అగౌరవకరంగా చూపించే విధంగా ఉన్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రూపొందించిన ంఃఔ ఆంధ్రజ్యోతి వేమూరి రాధాకృష్ణ మరియు తత్సంబధిత యాంకర్, దానికి అనుమతి ఇచ్చిన ఎడిటర్ మరియు మేనేజ్‌మెంట్ అందరూ ఈ నేరానికి బాధ్యులు. వారు తగిన పరిశీలన లేకుండా, ధృవీకరణ లేకుండా, ఉద్దేశపూర్వకంగా ఈ విధమైన దూషణాత్మక కంటెంట్‌ను ప్రసారం చేయడం ద్వారా చట్టాన్ని ఉల్లంఘించారు. ఇకపోతే, ఈ కార్యక్రమం డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో కూడా విస్తృతంగా ప్రచారం కావడం వల్ల, ఈ దూషణాత్మక వ్యాఖ్యలు మరింత విస్తృతంగా ప్రజల్లో వ్యాప్తి చెందుతూ, ప్రజల మధ్య విభేదాలు మరియు శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉంది. మీరు ఈ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకొని, పై పేర్కొన్న సెక్షన్ల కింద సంబంధిత యాంకర్, ఎడిటర్, మేనేజ్‌మెంట్ మరియు ఇతర బాధ్యులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, సమగ్ర విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలుపుతూ. అలాగే, ఈ దూషణాత్మక కంటెం ట్‌ను అన్ని వేదికల నుండి తొలగించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి గారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మాజీ కార్పొరేటర్లు, మహిళా విభాగాలలో వివిధ హోదాల్లో ఉన్నవారు కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సిజిడి) పై జిల్లా స్థాయి యుటిలిటీస్ సమన్వయ కమిటీ (డిఎల్‌యుసిసి) సమావేశంజిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి, ఏప్రిల్ 08(శ్రీచక్ర)::. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని మిని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగిన జిల్లాలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) ప్రాజెక్టు అమలు, పురోగతిపై జిల్లా స్థాయి యుటిలిటీస్ సమన్వయ కమిటీ (డఎల్యుసీసీ) సమావేశం ను జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, సంబంధిత శాఖల అధికారులు, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులతో కలసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టు ప్రజలకు సురక్షితమైన, చౌకైన మరియు పర్యావరణ హితమైన ఇంధనాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గృహాలకు పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా (ఖఔఉ), వాహనాలకు అఔఉ ఇంధనం అందించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రాజెక్టు ముఖ్య ప్రయోజనాలుసురక్షితం (తక్కువ ప్రెషర్)పర్యావరణానికి మేలు (కాలుష్యం తగ్గింపు)ఎల్పిజి కంటే చౌకగా అందుబాటుగ్యాస్ నిల్వ అవసరం లేకపోవడం24 గంటల గ్యాస్ సరఫరా సౌకర్యంఅలాగే, దీపం పథకం కింద లబ్ధిదారులు పొందుతున్న ప్రయోజనాలను త్వరలో పైప్డ్ నేచురల్ గ్యాస్ (పి ఎన్ జి) సేవలకు కూడా విస్తరించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో సీజీడీ పనులు వేగవంతంగా అమలు చేయాలని, మున్సిపల్, రోడ్లు ఢ భవనాలు, విద్యుత్, నీటి సరఫరా, టెలికాం తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని ఆదేశించారు. రోడ్ల త్రవ్వకాల సమయంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనులు నిర్వహించాలని సూచించారు. పైప్‌లైన్ ఏర్పాటు, గ్యాస్ కనెక్షన్ల మంజూరు, భద్రతా ప్రమాణాల అమలులో ఎటువంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. పనుల నాణ్యతపై నిరంతర పర్యవేక్షణతో పాటు నిర్ణీత గడువుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలో సీజీడీ ప్రాజెక్టు అమలు ద్వారా గృహ వినియోగదారులకు సులభతరం, పరిశ్రమలకు నిరంతర ఇంధన సరఫరా, పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు లభిస్తుందని తెలిపారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంపొందించి అనుమతులు, క్లియరెన్సులు వేగవంతంగా జారీ చేయాలని, పనుల్లో ఎటువంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి సాయిబాబా,ఏ జి అండ్ పి నోడల్ అధికారి చాణక్య, ఇరిగేషన్ డి ఈ, రాధా కృష్ణా, ద్వామా పిడి శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి సుశీలా దేవి, పంచాయతీ రాజ్ ఎస్ ఈ మధుసూదన్, విద్యుత్ శాఖ ఎస్ ఈ చంద్రశేఖర్ రావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి. చంద్రశేఖర్ ఆర్ అండ్ బి ఎస్ ఈ రాజా నాయక్ సివిల్ సప్లై అధికారి శేషు రాజు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివశంకర్ రెడ్డి, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ చిన్న లాలప్ప, జిల్లా స్థాయి యుటిలిటీస్ సమన్వయ కమిటీ (డఎల్యుసీసీ) సభ్యులు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల్లో నీటి స్టోరేజ్ పెరుగుదలకు కృషి చేయాలి..,

### మాట్లాడుతున్న ఎంపీడీవో దిలీప్ కుమార్,నోడల్ అధికారి ఎస్. మునిరత్నం...,





కోట : ఏప్రిల్ 8 (శ్రీ చక్ర): ప్రతి ఒక్కరూ నీటిని వృధా చేయకుండా భూగర్భ జలాల్లో నీటి యొక్క పెరుగుదలకు కృషి చేయాలని ఎంపీడీవో దిలీప్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం కోట మండలంలో జలధారా, జలహారతి సాగు నీటి సంఘాల బాధ్యత కార్యక్రమం జరుగుమల్లి, ఉత్తమనెల్లూరు,కొక్కుపాడు గ్రామ పంచాయతిల పరిధిలో సాగు నీటి సంఘాల అధ్యక్షులతో కలిసి ఎంపీడీవో అధ్యక్షతన నీటి పారుదల శాఖ,రెవెన్యూ, ఆర్‌డబ్ల్యూఎస్,పం చాయితీ రాజ్,అగ్రికల్చర్ శాఖల అధికారులు,సాగు నీటి సంఘాల అధ్యక్షులు ఒకేసారి కలిసి గ్రామంలో చర్చించి నీటి నిల్వ,చెరువుల్లో నీటి నిల్వ చేసుకునేందుకు చేయవలసిన పనుల గురించి వివరంగా చర్చించారు.చెరువులు,గుంటలు, పంచాయతీల్లోని గృహాల్లో నీటిని వృధా చేయకుండా ఉన్నందుకు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ విధంగా నీటిని నిల్వ చేయగలిగితే భూగర్భ జలాల్లో పై స్థాయిలోనే నీరు పుష్కలంగా ఉండే అవకాశాలు ఉంటాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం గ్రామ స్థాయిలో నీటి సంరక్షణ,సాగు నీటి నిర్వహణ,చెరువుల అభివృద్ధి వంటి అంశాలపై మంచి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దిలీప్ కుమార్,జల హారతి నీటి సంఘాల నోడల్ అధికారి ఎస్ మునిరత్నం,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అరవింద్,అగ్రి కల్చర్ ఏ ఈ సుచేంద్ర ప్రసాద్,ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ అబ్దుల్లా,టిడిపి మండల అధ్యక్షుడు పలగాటి భాస్కర్ రెడ్డి,టిడిపి నాయకులు ఉచ్చూరు.రవీంద్రారెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

## నాయుడుపేటలో ట్రాన్స్‌ఫార్మర్ల దొంగలు అరెస్ట్‌వారి వద్ద నుండి నాలుగు లక్షల విలువచేసే 350 కేజీల కాపర్ రికవరీ ఒక మోటార్ సైకిల్ ,మూడు సెల్ ఫోన్లు స్వాధీనం8 కేసులు చేదించిన నాయుడుపేట పోలీసులు

నాయుడుపేట,ఏప్రిల్ 08(శ్రీచక్ర):తిరుపతి జిల్లా నాయుడుపేట పోలీసులు నాలుగు లక్షల విలువచేసే ట్రాన్స్ఫార్మర్ల రాగి వైర్లను,8 మంది దొంగలను బుధవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు, ఒక మోటారు సైకిలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక డిఎస్పి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన తిరుపతి జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ గొర్రెపల్లి గుంట గ్రామానికి చెందిన పతంగి హేమంత్, మచ్చ చిన్న ఆల్లయ్య, జోషుల వారి కండ్రిగ సంబంధించిన బల్లవోలు వెంకటరమణయ్య, భీమవరం గ్రామానికి చెందిన తుపాకుల శీను, ఈగ మస్తాన్ సిద్ధపరెడ్డి మురుగేష్ మరో ఇద్దరితో సహా 8 మంది ఈరోజు మల్లం కూడలి వద్ద అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వ్యసనాలకు బానిసైనా వీళ్లు గుట్టుచప్పుడు కాకుండా రైతుల ట్రాన్స్ఫార్మర్ల రాగి వైర్లను అపహరించి.. 700 చొప్పున అమ్ముతూ వారు వ్యసనాలను తీర్చుకునే వారని,ఒక రైతు కొత్త ట్రాన్స్ఫార్మర్ను బిగించేందుకు రెండు లక్షలు నుండి 2,50,000 వరకు ఖర్చు అవుతుందని, అలాగే ఒక్కో ట్రాన్స్ఫారం కింద పది ఎకరాల సాగు ఆధారపడి ఉందని ఆర్థిక పరిస్థితులు దృష్టిలో ఉంచుకొన్నా పోలీసులు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాలతో కేసు నమోదు చేశారు. అక్కడనుండి నిఘా ఉంచిన పోలీసులు వీళ్లను మల్లాం కూడలి వద్ద అరెస్టు చేశారని తెలిపారు. విచారనలో ఈ దొంగలు ఎనిమిది ట్రాన్స్ఫర్మర్ లను దొంగలించినట్లు వారు తెలిపారని,వారి వద్ద నుండి నాలుగు లక్షల 20 వేల రూపాయల విలువచేసే రాగి వైర్లను, ఒక మోటార్ సైకిల్ ను మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు బృందాలు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కు హేట్సాఫ్..., రేకుల షెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే సాయం...,



కోట : ఏప్రిల్ 8 (శ్రీ చక్ర): కోట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఊనుగుంటపాలెం పాఠశాలకు పాఠశాల అభివృద్ధి నిమిత్తం తాత్కాలికంగా రేకులతో షెడ్ వేసుకొనుటకు గూడూరు ఎమ్ ఎల్ ఏ డాక్టర్ పాశం. సునీల్ కుమార్ ఒక లక్ష రూపాయలు సొంత నిధులు ఊనుగుంటపాలెం గ్రామ టీడీపీ నాయకులు బందిల రఘురామ్,కోటారెడ్డి,రాధాకృష్ణ రెడ్డి,సుబ్బయ్య,బూత్ కన్వీనర్లు ఎస్ ఎమ్ సీ చైర్మన్ ప్రమీల,కృష్ణయ్య ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రాజ్ కుమార్ కి అందచేశారు.ఎమ్మెల్యే గతంలో ఈ పాఠశాలకు విద్యార్థులకు ఆట వస్తువులు,మైక్ సెట్ కూడా అందించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గూడూరు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఎస్.శ్రావణ కుమార్, వై.చంద్ర శేఖరం ,గోపాల కృష్ణ, కే.చంద్ర శేఖర్,ఎస్ కే. మస్తాన్, కళా వతి, రవి,సుమలత,విజయలక్ష్మి,జనార్ధన్,కవిత పాల్గొన్నారు

## రైతు ఉత్పత్తి దారు సంఘాల ప్రణాళికలకు సిద్ధం..,మాట్లాడుతున్న వెలుగు ఏపీఎం అనీలా..,




కోట: ఏప్రిల్ 8 (శ్రీ చక్ర):కోట మండలం స్థానిక వెలుగు కార్యాలయంలో వెలుగు ఎన్ ఎమ్ ఎన్ ఎఫ్ కన్వెర్జెన్సీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఏపీఎం అనీలా మాట్లాడుతూ ఈ ఆర్థికసంవత్సరంలో రైతుఉత్పత్తిదారుల సంఘాల ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది.ఇందులో భాగంగా ఈ సంవత్సరం నుండి కస్టమ్హైరింగ్ సెంటర్ ద్వారా రైతులకు వ్యవసాయ పనిముట్లు బాడుగకు ఇవ్వడం జరుగుతుందని అలాగే రైతుసంఘాలుకు ఆర్థిక సహాయం చేసి దాని ద్వారా ప్రకృతివ్యవసాయం చేయించి దానికి మార్కెటింగ్ ఏర్పాటు చేయడం,రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కోట మండల రైతు ఉత్పతిదారుల సమాఖ్య తోడ్పడుతుం దని తెలియజేశారు.ఈ సమావేశంలో ఏపీఎం అనీలా,ఎఫ్ పి ఓ సీసీ శంకరయ్య,ఎన్ ఎమ్ ఎఫ్ ఎన్ ట్రైనర్ శ్రీనివాసులు,ఎన్ ఎమ్ ఎఫ్ ఎన్ సిబ్బంది,ఎఫ్అ పి ఓ అకౌంటెంట్ పాల్గొన్నారు

## పునరావాస కాలనీలో మౌలిక వసతులు కల్పించండి కలెక్టర్ విజయ సునీత



మార్కాపురం ఏప్రిల్ 8 (శ్రీ చక్ర)మార్కాపురం..పునరావాస కాలనీల్లో మౌలిక వసతులు కల్పనకు చర్యలు చేపట్టండి.. జిల్లా కలెక్టర్ విజయ సునీత ఆదేశాలు.వెలుగొండ ప్రాజెక్టు పునరావాస కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె కలెక్టరేట్ దగ్గర ఉన్న సుంకేసుల పునరావాస కాలనీ, అదేవిధంగా ఇడుపూరు, దేవరాజు గట్టు పునరావాస కాలనీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కింద కేటాయించిన మొత్తం పునరావాస కేంద్రాలు, ప్రస్తుతం వాటి పరిస్థితి లపై వెలుగొండ ప్రాజెక్టు అధికారులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టరేట్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో జంగిల్ క్లియరెన్స్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా మిగిలిపోయిన సిసి రోడ్లు గుర్తించి పనులు పూర్తి చేయాలన్నారు.. పరిహారం విషయంలోకూడా నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను బట్టి వెంటనే వారికి అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగొండ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ శ్రీధర్ రెడ్డి, మార్కాపురం, కంభం ఎస్ డి సి లు సత్యనారాయణ, వెంకట శివరామిరెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## డీఈ రత్నాకర్ రెడ్డి కుమారుని వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే ఆదిమూలం



వరదయ్యపాలెం ఏప్రిల్ 8(శ్రీ చక్ర) ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ రత్నాకర్ కుమారుని వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూ లం బుధవారం పాల్గొన్నారు.తిరుపతి లోని కన్వెన్షన్ లో సాయం త్రం జరుగుతున్నఈ వివాహ రిసెప్షన్ కు ఎమ్మెల్యే హాజరై వధూవ రులను ఆశీర్వదించారు.చిలక గోరింకల్లా అష్ట ఐశ్వర్యాలు పొంది నిండునూరేళ్ళుచల్లగాజీవించాలనిఎమ్మెల్యే ఆదిమూలం దీవించారు.

## ప్రత్యేక అధికారిగా ఎంపీడీఓ ఏఓ ప్రసాద్ బాధ్యతల స్వీకారం



వరదయ్యపాలెం ఏప్రిల్ 08(శ్రీ చక్ర) కొత్త ఉత్సాహంతో,అభివృద్ధి దిశగా మరో అడుగు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ ఏఓ ప్రసాద్ కి గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికి సత్కరించారు.తొండూరు, పులివెల్లం, మత్తేరిమిట్ట, కారిపాకం, చిలమత్తూరు గ్రామ పంచాయతీ లకు ప్రసాద్ ప్రత్యేక అధికారిగా కొనసాగుతారు.చిలమత్తూరు పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణాన్ని స్వయంగా పరిశీలించి, జరుగుతున్న అభివృద్ధి పనులపై వివరాలు ఆరా తీశారు.గతంలో ఇంచార్జి ఎంపీడీఓగా పనిచేసిన అనుభవం ఉన్నందున, ప్రస్తుతం ప్రత్యేక అధికారిగా మరింత సమర్థవంతంగా సేవలు అందిస్తారని గ్రామస్తులు విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రజలకు చేరువగా,అభివృద్ధికి ప్రాధాన్యతగాసేవలే లక్ష్యం!

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన, వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే



మార్కాపురం ఏప్రిల్ 9 శ్రీ ( చక్ర)మార్కాపురం జిల్లా నూతన కలెక్టర్ ఏం. విజయ సునీత ని, మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైయస్సార్ సిపి ఇంచార్జి అన్నా రాంబాబు, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, అభినందనలు తెలిపారు. ఆయన వెంట వైయస్సార్ సిపి రాష్ట్ర సెక్రటరీ, కొండెపి వైయస్సార్ సిపి నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్. షంషీర్ అలీ బేగ్, మార్కాపురం మాజీ పురపాలక సంఘ చైర్మన్ బాల మురళి కృష్ణ, వైయస్సార్ సిపి మార్కాపురం పట్టణ అధ్యక్షులు షేక్ సలీం, మరియు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా చైతన్య ఫార్మసీలో ఫేర్వెల్ డే కార్యక్రమం



మార్కాపురం ఏప్రిల్ 9 ( శ్రీ చక్ర)స్థానిక చైతన్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విహెచ్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు తమ భవిష్యత్తు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, కృషి, నైతిక విలువలను పాటిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డా. పి. చంద్రరేఖ అధ్యక్షత వహించి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలేజీలో నేర్చుకున్న జ్ఞానం, విలువలు వారి జీవిత ప్రయాణంలో మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఫ్యాకల్టీ సభ్యులు రాజిని, రాణి, ఇతర అధ్యాపకులు విద్యార్థులకు తమ ఆశీస్సులు అందించారు. వారు విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మంచి స్థానాలను సంపాదించాలని ఆకాంక్షించారు.ఈ వేడుకలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు. చివరగా, సీనియర్ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుని, కళాశాల యజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# హోర్ముజ్ జలసంధి వద్ద టోల్ వసూలు..

### యుద్ధంతో నష్టపోయిన వేళ ఇరాన్ కీలక నిర్ణయం

న్యూ ఢిల్లీ, ఇరాన్-అమెరికా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి వచ్చింది. ఇదే సమయంలో హోర్ముజ్ జలసంధి కూడా అందుబాటులోకి రానుంది. దీంతో ఇకపై ఈ మార్గం గుండా అంతర్జాతీయ వాణిజ్య నౌకలు స్వేచ్ఛగా ప్రయాణిస్తాయి. కానీ, ఇక్కడే ఇరాన్ మెలికపెట్టబోతుంది. ఇకపై హోర్ముజ్ జలసంధి నుంచి వెళ్లే నౌకలపై పన్నులు విధించే ఆలోచన చేస్తోంది ఇరాన్. ఇప్పటికే ఈ అంశంపై ఇరాన్ పార్లమెంట్‌లో చర్చ జరిగింది.



దీనికి అవసరమైన బిల్లును కూడా ఆమోదించింది.దీనికి సంబంధించిన మార్గదర్శకాలు రూపొందించే పనిలో ఉంది. దీనిపై ఐఆర్‌జీసీ నిర్ణయం తీసుకుంటుంది. ఇది అమలులోకి వస్తే హోర్ముజ్ జలసంధి నుంచి వెళ్లే నౌకలు ఇకపై ఇరాన్ నిర్ణయించిన ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా రవాణా అయ్యే చమురులో 20 శాతం ఈ జలసంధి నుంచే వెళ్లాలి. ప్రపంచంలో వాణిజ్యపరంగా ఇది అత్యంత కీలకమైన, రద్దీ అయిన జలమార్గం. ఇరాన్ ఈ ఫీజును సెక్యూరిటీ రిలేటెడ్ ఫీగా వసూలు చేయబోతున్నట్లు సమాచారం. ఈ ప్రాంతంలో భద్రత కోసం అవసరమైన నిర్వహణ ఛార్జీలను నౌకల నుంచి వసూలు చేయబోతుంది. ఇది ఇరాన్‌కు మంచి ఆదాయ వనరుగా మారనుంది. అయితే, ఈ నిర్ణయంపై వాణిజ్య నౌకలు, రవాణా, చమురు సంబంధిత వర్గాలు మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీనివల్ల నౌకలపై, చమురు సంస్థలపై, అనేక దేశాలపై అదనపు భారం పడుతుంది.సరుకు రవాణా, ఇన్స్యూరెన్స్ ఛార్జీలు కూడా పెరుగుతాయి. ఇప్పటికే ఈ మార్గంలో వెళ్లే నౌకలపై ఇన్స్యూరెన్స్ ఇచ్చే కంపెనీలు ప్రీమియం పెంచబోతున్నట్లు ప్రకటించాయి. ముఖ్యంగా నౌకల రవాణాపై ఇరాన్ దళాలు ఆధిపత్యం చెలాయిస్తే మరింత ఇబ్బంది తప్పదు. ఇక, అంతర్జాతీయంగా చమురు ధరలు కూడా పెరుగుతాయి. అమెరికాతో యుద్ధం ద్వారా కలిగిన ఆర్థిక నష్టాన్ని ఇరాన్.. హోర్ముజ్ వద్ద పన్నుల రూపంలో భర్తీ చేయనుంది. ఈ నిర్ణయం త్వరలోనే అమలులోకి వచ్చే అవకాశం ఉంది.


# మతం.. మూఢనమ్మకం.. క్షుద్రం.. సుప్రీంకోర్టులో ఆసక్తికర వాదనలు



న్యూఢిల్లీ: మతాల్లో ఉన్న మూఢవిశ్వాలను ఎత్తి చూపే హక్కు తమకు ఉందని సుప్రీంకోర్టు పేర్కొన్నది. మతవిశ్వాసాలపై న్యాయం వెల్లడించే హక్కు కూడా తమకు ఉన్నట్లు కోర్టు చెప్పింది. శబరిమలఆలయంలోకి మహిళల ప్రవేశంపై ఆంక్షల కేసులో సుప్రీంకోర్టులో వాదనలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఇవాళ రెండో రోజు కోర్టులో పలు కోణాల్లో ఆసక్తికర వాదనలు జరిగాయి. కేంద్రం చేసిన వాదనను సుప్రీం తిరస్కరించింది. జడ్జీలు న్యాయ రంగంలో మాత్రమే నిపుణులని, మతం అంశాల్లో కాదు అని, సాంప్రదాయాలపై సెక్యులర్ కోర్టు తన నిర్ణయాన్ని వెల్లడించడం సరికాదు అని కేంద్రం పేర్కొన్నది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది సభ్యుల ధర్మాసనం ఈ కేసులో వాదనలు వింటోంది.విభిన్న మతస్తులు, వారి విశ్వాసాలపై కోర్టు విస్తృతంగా చర్చించింది. కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ.. మతంలోని మూఢవిశ్వాసాలపై కోర్టు ఎలా నిర్ణయాన్ని వెల్లడిస్తుందని ప్రశ్నించారు. మూఢ నమ్మక విధానమే ఉన్నా.. ఆ అంశాన్ని కోర్టు తేల్చలేదని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 25(2)(బీ) ప్రకారం ఆ పని చట్టసభ్యులు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఫలానా విధానం మూఢనమ్మకమైందని, దీనిలో చట్టసభ ద్వారా సంస్కరణలు చేపట్టవచ్చు అన్నారు. క్షుద్ర విద్యతో పాటు ఇతర విధానాల నివారణకు అనేక చట్టాలు ఉన్నట్లు చెప్పారు. ఈ సందర్భంలో జస్టిస్ అమానుల్లా స్పందిస్తూ.. ఆ వాంగ్మూలం చాలా సింపుల్‌గా ఉందని, ఓ విధానం ఎంత వరకు మూఢవిశ్వాసమో చెప్పేందుకు కోర్టుకు హక్కు ఉందని, అది మా పరిధిలోకి వస్తుందన్నారు. ఆ తర్వాత చట్టసభ పరిధిలోకి వెళుతుందన్నారు.చట్టసభల్లో తీర్మానించిన అంశమే చివరిదని చెప్పలేరని, అలా జరగదు అని జస్టిస్ అమానుల్లా అన్నారు. మతపరమైన ఓ ప్రక్రియను మూఢనమ్మకంగా నిర్ణయించే హక్కు కోర్టుకు లేదని తుషార్ మెహతా అన్నారు. ఎందుకంటే ఆ కోర్టులో ఆ మతనిష్ణాతులు ఉండరన్నారు. చట్టం అంశాల్లో న్యాయమూర్తులే నిపుణులు అని, కానీ మతం అంశంలో కాదని ఆయన అన్నారు. నాగాలాండ్‌లో ఉన్న ఓ మతవిధానాన్ని తాను వ్యక్తిగతంగా ఓ మూఢనమ్మకంగా భావిస్తానని, మనమో విభిన్నమైన సమాజంలో ఉన్నామని, మహారాష్ట్రలో క్షుద్ర విద్యకు చెందిన చట్టం ఉందని, అయితే ఆ విద్య అక్కడ ప్రాచుర్యంలో ఉన్నట్లు వాళ్లు చెబుతారని, అందుకే ఆర్టికల్ 25(2)(బీ) ప్రకారం దాన్ని రక్షిస్తున్నట్లు తుషార్ మెహతా తెలిపారు.ఆ టైంలో జస్టిస్ బాగ్చీ స్పందిస్తూ.. ఒకవేళ మత విధానంలో క్షుద్రవిద్య కూడా భాగమే అయితే, అప్పుడు దాన్ని మూఢనమ్మకంగా భావించవచ్చా అని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ క్షుద్రవిద్యను నియంత్రించే హక్కు చట్టసభలకే ఉందని చెబితే, అప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం ప్రజల ఆరోగ్యం , క్షేమం ప్రకారం దాన్ని నిషేధించవచ్చా అని జస్టిస్ బాగ్చీ అడిగారు. దానికి సొలిసిటర్ జనరల్ స్పందిస్తూ.. ఒకవేళ ఆ అంశం .. ఆరోగ్యం, నైతికత, ప్రజా సంక్షేమం పరిధిలోకి వస్తే, అప్పుడు దాన్ని న్యాయ సమీక్ష చేయవచ్చు అని, కానీ కేవలం అది మూఢనమ్మకం అన్న కోణంలో పరిగణించరాదు అన్నారు. ఒక మతంలో ఒక ఆచరణీయ విధానాన్ని ఆ మతతత్వ కోణంలో చూడాలని జస్టిస్ నాగర్నత అన్నారు. ఓ మతానికి చెందిన అభిప్రాయాన్ని, మరొకరికి ఆపాదించరాదు అని, ఆ మతతత్వాన్ని మాత్రమే కోర్టు పరిగణలోకి తీసుకోవాలని జస్టిస్ నాగరత్న తెలిపారు.

## ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందా.. ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలపై మిస్సైల్ దాడులు చేసిందా..?

హైదరాబాద్ : అగ్రరాజ్యం అమెరికా ఇరాన్ దేశాల మధ్య గత రాత్రి కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. రెండు వారాల ఈ తాత్కాలిక శాంతి ఒప్పందాన్ని ఇజ్రాయెల్ కూడా స్వాగతించింది. అయితే ఈ ఒప్పందం కుదిరిన గంటల వ్యవధిలోనే ఇరాన్ ఉల్లంఘించిందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇజ్రాయెల్‌తోపాటు గల్ఫ్ దేశాలైన దుబాయ్, సౌదీ, కువైట్‌పై ఇరాన్ మిస్సైల్ దాడులతో విరుచుకుపడిందనే ప్రచారం జరుగుతోంది. ఇజ్రాయెల్ కూడా ఇరాన్ తమపై మిస్సైల్ దాడులకు పాల్పడిందని ఆరోపించింది.ఇరాన్ గంటల వ్యవధిలోనే కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని కూల్చేశాయని తెలిపింది. బుధవారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటనతో



ఇజ్రాయెల్ సైన్యం హైఅలర్ట్ ప్రకటించింది. గంట వ్యవధిలోనే ఇరాన్ మూడుసార్లు క్షిపణులను ప్రయోగించినట్లు ఇజ్రాయెల్ సైన్యం ధ్రువీకరించింది. ఈ దాడులను ఎదుర్కొనేందుకు తమ రక్షణ వ్యవస్థలు నిరంతరం పనిచేస్తున్నాయని తెలిపింది.హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరవాలన్న షరతుతో ఇరాన్‌లోని మౌలిక సదుపాయాలపై దాడులను ట్రంప్ రెండు వారాలపాటు వాయిదా వేశారు. ఈ ఒప్పంద ప్రకటన వెలువడిన వెంటనే ఇరాన్ దాడులకు దిగిందనే వార్తలు పరిస్థితిని ఆందోళనకరంగా మార్చాయి. శాంతి దిశగా అడుగులు పడుతున్న తరుణంలో ఇరాన్ దాడులకు పాల్పడిందన్న వార్తలు పశ్చిమాసియాలో మళ్లీ పూర్తిస్థాయి యుద్ధ భయాలను సృష్టించాయి. ఇరాన్ వైఖరిపై అమెరికా, ఇజ్రాయెల్ ఎలా స్పందిస్తాయనే దానిపై ఉత్కంఠ నెలకొన్నది.

## 'ఇరాన్ నుంచి వెంటనే బయటపడండి'.. భారత పౌరులకు కేంద్ర తాజా అడ్వయిజరీ




ఇరాన్ దేశంలోని భారతీయులకు కేంద్ర ప్రభుత్వం మరోసారి కీలక అడ్వైజరీ జారీచేసింది. ఆ దేశం నుంచి వెంటనే బయటపడాలని సూచించింది. ఈ మేరకు ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం 'ఎక్స్ (టీ)' వేదికగా పోస్టును పంచుకుంది. కేంద్ర ప్రభుత్వం సూచనల ఆధారంగా ఇరాన్ నుంచి బయటపడాలని కోరింది.ఇరాన్‌లోని రాయబార కార్యాలయాన్ని సంప్రదించకుండా లేదా వారితో సమన్వయం చేసుకోకుండా అంతర్జాతీయ సరిహద్దు సమీపంలోకి రావద్దని హెచ్చరించింది. ఈ మేరకు రాయబార కార్యాలయం అత్యవసర సమయంలో సంప్రదించేందుకు ఫోన్ నెంబర్‌లు ఇచ్చింది. +989128109115, +989128109109, +989128109102, +989932179359, మెయిల్ ఐడి ? ు షేర్ చేసింది.అమెరికా, ఇరాన్ దేశాలు గత రాత్రి రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ క్రమంలో నిన్న కూడా కేంద్రం ఒక అడ్వయిజరీ జారీచేసింది. అనవసర ప్రయాణాలు మానుకోవాలని, ఇళ్లలోనే ఉండాలని, అన్ని విద్యుత్, సైనిక స్థావరాలు, బహుళ అంతస్థుల భవనాలకు దూరంగా ఉండాలని సూచించింది. ఇప్పుడు కాల్పుల విరమణ నేపథ్యంలో తాజాగా మరో అడ్వైయిజరీ జారీచేసింది. ఇరాన్‌ను వెంటనే వీడాలని తాజా అడ్వయిజరీలో పేర్కొన్నది.

## 'మా ఊరికి పిల్లను ఎవరు ఇవ్వరు, మా పిల్లను పెళ్లి కూడా చేసుకోరు..'



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్షా శిబిరం కొనసాగుతున్న విషయం తెలిసిందే. కాగా డంపింగ్ యార్డ్ ఏర్పాటును స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.మా హుజూరాబాద్ ప్రాంతానికి డంపింగ్ యార్డు వస్తే మాకు రోగాలు వస్తాయి, పంటలు పండవని స్థానిక వ్యక్తి ఒకరు అన్నారు. ఈ విషయమై సదరు వ్యక్తి మీడియాతో మాట్లాడుతూ.. డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తే మా ఊరికి పిల్లను ఎవరు ఇవ్వరు, మా పిల్లను పెళ్లి కూడా చేసుకోరు.. ఎందుకంటే ఈ డంపింగ్ యార్డ్ వాసన వడి పిల్లలు అయ్యే అవకాశాలుండయ్ అన్నారు.మాది విత్తనాలు తయారు చేసే ప్రాంతం.. డంపింగ్ యార్డ్ వస్తే విత్తనాలకు నోచుకోకుండా అవుతుంది. జనావాసాలు లేని పరకాల, భూపాలపల్లి, ములుగు, మేడారం ఏరియాలకు 40-50 కిలోమీటర్ల దూరంలో జంగిల్ ఉన్నది. దగ్గర పెట్టుకోవాలని మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాము. మేం పండిస్తే సిర్సపల్లి గ్రామం నుంచి ప్రతీ ఒక విత్తనం ఆంధ్రాకు పోతది. మేం పండించిన పంటనే సీడ్ అయి వస్తది. డంపింగ్ యార్డ్ రద్దు చేయపోతే ఢిల్లీ వరకైనా పోయి పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.హుజూరాబాద్ ప్రాంతంలో డంపింగ్ యార్డు పెట్టడం వల్ల చుట్టు పక్కన ఉన్న 20 గ్రామాలు ఆగం అవుతాయని మరో వ్యక్తి చెప్పుకొచ్చారు. పొన్నం ప్రభాకర్, బండి సంజయ్, కలెక్టర్ ఇట్ల అందరికీ వినతి పత్రం ఇచ్చినా ఎవరూ పట్టించుకోవడం లేదని.. రేవంత్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ అయితే నువ్వు చెప్పేదాకా నాకు కూడా తెల్వదు అన్నాడు. మా ప్రజల గోస విని డంపింగ్ యార్డు పెట్టడం విరమించుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

## మాట నిలబెట్టుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు

తిమ్మాపూర్ : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో ఇటీవల జరిగిన సర్పంచుల ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హామిని నిలబెట్టుకున్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థులను గెలిపిస్తే ఆ గ్రామాల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్ ప్రజలకు హామీ ఇచ్చారు.మండలంలోని మొగిలిపాలెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ తిరుపతి గెలవగా ఆ గ్రామంలో వాటర్ కూలింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి బుధవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. కేవలం మెయింటెన్స్ ఖర్చులు తీసుకుని కూల్ వాటర్ గ్రామస్తులకు అందుబాటులో ఉంచాలని గ్రామ పాలకవర్గానికి సూచించారు. మిగతా గ్రామాల్లో కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాట్ల తిరుపతి, ఉప సర్పంచ్ మేకల మహేష్, నాయకులు పాశం అశోక్ రెడ్డి, సమ్మయ్య, సతీష్, పరశురాములు, రవి, శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 28న గూగుల్ డేటా సెంటర్ కు శంకుస్థాపన

విశాఖపట్టణం, ఏప్రిల్ 8, రాష్ట్రంలో ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ నిర్మాణానికి ముహూర్తం ఖరారైంది. విశాఖపట్నం జిల్లాలో ఈ నెల 28వ తేదీన శంకుస్థాపన చేయనున్నారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి లోకేశ్ తో పాటు గూగుల్ సంస్థకు చెందిన ప్రముఖులు హాజరుకానున్నారు. అంతర్జాతీయ దిగ్గజ సంస్థ గూగుల్ అమెరికావెలుపల అత్యధిక పెట్టుబడి 15 బిలియన్ డాలర్ల (రూ.1.35 లక్షల కోట్లకు పైగా) వ్యయంతో చేపడుతున్న మొదటి ప్రాజెక్టు ఇదే కావడం విశేషం. వెయ్యి మెగావాట్ల సామర్థ్యంతో ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ను నిర్మించనున్నారు. 2028 చివరికి డేటా సెంటర్ పనులు పూర్తి చేసి, ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెబుతున్నారు. గూగుల్ డేటా సెంటర్కు మూడు చోట్ల మొత్తం 601.4 ఎకరాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. విశాఖ జిల్లా ఆనందపురం తర్లువాడలో 266.6 ఎకరాలు, విశాఖ గ్రామీణ మండలం అడవివరంలో సింహాచలం దేవస్థానానికి చెందిన 160 ఎకరాలు, అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో ఏపీఐఐసీకి చెందిన 174.8 ఎకరాలు కేటాయించారు.గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్, అదానీగ్రూప్ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నారుగూగుల్ సంస్థ ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్ల కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ సంస్థ గత ఏడాది అక్టోబర్ 14న ఎంవోయూపై సంతకాలు చేశాయి. అవసరమైన భూమిని ప్రభుత్వం గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు అప్పగించింది. మూడు డేటా సెంటర్ల ఏర్పాటుతో విశాఖపట్నం ఆసియాలోనే అతి పెద్ద డేటా సెంటర్ క్లస్టర్గా గుర్తింపు పొందే అవకాశం ఉంది. దీనికోసం 601.40 ఎకరాలను ప్రభుత్వం ఇప్పటికే కేటాయించింది.విశాఖపట్టణం తీర ప్రాంతం కావడంతో ఇక్కడి నుండి సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా వంటి దేశాలకు సముద్రగర్భ కేబుల్ వ్యవస్థల ద్వారా నేరుగా అనుసంధానం ఏర్పడుతుంది. దీనివల్ల విశాఖ నగరం అంతర్జాతీయ డేటా కనెక్టివిటీ ప్రధాన కేంద్రంగా మారనుంది.

## విజయవాడ స్టేడియానికి మహర్దశ

విజయవాడ, ఏప్రిల్ 8,ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం అంతర్జాతీయ హంగులు అద్దుకోబోతోంది. రాష్ట్రంలో క్రీడారంగానికి పూర్వవైభవం తీసుకురావాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఈ స్టేడియంను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పునరుద్ధరించాలని నిర్ణయించింది. విజయవాడ నగరాన్ని ఒక స్పోర్ట్స్ హబ్గా తీర్చిదిద్దే క్రమంలో ఇది మొదటి అడుగుగా ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఆధునీకరణ పనులకు సంబంధించి ఈ నెల 8వ తేదీన అధికారికంగా శంకుస్థాపన జరగనుంది.రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఈ కార్యక్రమానికి హాజరై పనులను ప్రారంభించనున్నారు. క్రీడాకారుల కోసం అత్యాధునిక వసతులు మరియు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ఈ భారీ ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టింది. పునరుద్ధరణలో భాగంగా స్టేడియంలో అత్యాధునిక రన్నింగ్ ట్రాక్స్, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఇండోర్, అవుట్ డోర్ కోర్టులు నిర్మించనున్నారు. శిక్షణలో ఉండే క్రీడాకారుల కోసం అధునాతన హాస్టల్ సౌకర్యాలు, జిమ్ మరియు ఇతర సాంకేతిక పరికరాలను అందుబాటులోకి తీసుకురానున్నారు.భవిష్యత్తులో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి ఈవెంట్లకు ఈ స్టేడియం వేదికగా మారనుంది. ప్రపంచ స్థాయి పోటీలకు సరిపడేలా స్టేడియం సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, ప్రతిభ ఉన్న క్రీడాకారులకు స్థానికంగానే అత్యుత్తమ శిక్షణ అందేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల బెజవాడ క్రీడాకారులు మరియు క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ స్టేడియం అభివృద్ధి కోసం ప్రభుత్వం మొత్తం రూ. 53 కోట్లు వెచ్చించనుంది. ఇందులో మొదటి విడతగా రూ. 30 కోట్లతో పనులను ప్రారంభించనున్నారు.2027 నాటికి ఈ పనులన్నీ పూర్తి చేసి, 2029లో అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను ఇక్కడ నిర్వహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధాన స్టేడియం మధ్యలో 400 మీటర్ల పొడవైన, 8-లేన్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ఉన్న శాప్ ప్రధాన కార్యాలయాన్ని తొలగించి, ఆ స్థానంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంను నిర్మించనున్నారు. టెన్నిస్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ మరియు కబడ్డీ కోసం అదనంగా కొత్త ఔట్‌డోర్ కోర్టులను ఏర్పాటు చేయనున్నారు.

## విశాఖ టూ మావిగన్

శ్రీకాకుళం, ఏప్రిల్ 8, రాజధానుల విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఒక స్టాండ్ అంటూ లేకుండా పోతోంది. మొన్నటి వరకు మూడు రాజధానులు అన్న జగన్మోహన్ రెడ్డి మావిగన్ ప్రతిపాదన తీసుకొచ్చారు. మచిలీపట్నం- విజయవాడ- గుంటూరును కలుపుతూ మావిగన్ రాజధాని ఏర్పాటు చేయాలని ప్రత్యామ్నాయం సూచించారు. దాదాపు అమరావతి రాజధానికి దగ్గరగానే ఆయన సూచనలు ఉన్నాయి. కానీ ఇన్ని పరిణామాలు జరిగిన తర్వాత జగన్మోహన్ రెడ్డి ఈ మాట చెప్పడమే విమర్శలకు తావిస్తోంది. చంద్రబాబు అమరావతి ప్రతిపాదన చేసినప్పుడే ఈ మావిగన్ సూచించి ఉంటే బాగుండేది. పోనీ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానులు అనేకంటే.. ఈ మావిగన్ ప్రతిపాదన చేసి ఉంటే బాగుండేది. కానీ ఇప్పుడు ఆ ప్రతిపాదన చేస్తుండడం మాత్రం ఇబ్బందికరంగా మారింది. అనవసరంగా ఆయన టార్గెట్ అవుతూ వస్తున్నారు.ఒకవైపు మావిగన్ ప్రతిపాదన చేయగా.. ఇంకోవైపు ధర్మాన లాంటి సీనియర్ నేత వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ అన్యాయం గురించి ప్రశ్నిస్తున్నారు. నిన్నటి వరకు ఇదే ధర్మాన మేధావి ఉత్తరాంధ్రకు రాజధాని ప్రకటించడాన్ని హర్షించారు. విశాఖ పాలన రాజధానిని ఆహ్వానించారు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో ఊరువాడ ప్రచారం చేశారు. కానీ ఇప్పుడు ఆయన జగన్మోహన్ రెడ్డిని ఏం అనడం లేదు. ఆది నుంచి చంద్రబాబు స్టాండ్ అమరావతి. ఆయన మాట మార్చలేదు. కానీ మూడు రాజధానుల్లో భాగంగా విశాఖను పాలన రాజధాని చేస్తానన్నారు జగన్. దానిని విస్తృతంగా ప్రచారం చేశారు ధర్మాన. 2024 ఎన్నికలకు ముందు ఈ సీనియర్ నేత తన సొంత నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో దీనిపైనే డిబేట్ పెట్టారు. ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పుడు జగన్ మూడు రాజధానుల నుంచి మావిగన్ వైపు వెళ్తే దాని గురించి పట్టించుకోవడం లేదు.ప్రస్తుతం ఉత్తరాంధ్రకు అన్యాయం జరిగింది అంటే అది జగన్మోహన్ రెడ్డి చేసినట్టే. జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్రలోని విశాఖను పాలనా రాజధానిగా ప్రకటించారు. దానిని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు ధర్మాన. ఇప్పుడు అదే జగన్ విశాఖ కాదు మావిగన్ అంటున్నాడు. కానీ ధర్మాన జగన్మోహన్ రెడ్డిని విడిచిపెట్టి చంద్రబాబును టార్గెట్ చేస్తున్నారు. ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమ వెనుకబడిన ప్రాంతమని.. విభజన చట్టమే చెప్పిందని.. 80 ఏళ్ల వయసులో కూడా ఉత్తరాంధ్ర ప్రజలు పొట్ట చేత పట్టుకుని వలస వెళ్తున్నారని.. రాయలసీమ బిడ్డగా ఉండి ఆ ప్రాంత అభివృద్ధికి చంద్రబాబు ఏం చేశారని నిలదీస్తున్నారు ధర్మాన.

# మళ్లీ తెరపైకి గ్రేటర్ రాయలసీమ

కర్నూలు, ఏప్రిల్ 8, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి ప్రాంతీయ వాదం తెరపైకి వచ్చింది. ఒకప్పుడు తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగిన టైమ్‌లోనే రాయలసీమ అస్తిత్వం అంటూ చర్చలు జరిగాయి. ఇప్పుడు గ్రేటర్ రాయలసీమ అంటూ మాజీమంత్రి మైసూరారెడ్డి మరోసారి స్లోగన్ అందుకున్నారు. నవ్యాంధ్రలో ఇప్పుడిప్పుడే రాజధాని వ్యవహారం ఒక కొలిక్కి వచ్చిందని అంతా అనుకుంటున్నారు. ఉమ్మడి ఏపీ నుంచి తెలంగాణా విడిపోయాక 2014 నుంచి 12 ఏళ్లుగా ఏపీ రాజధాని అంశం ప్రతి రోజు చర్చకు వస్తోంది.ఇప్పుడు అమరావతి రాజధానిగా పార్లమెంట్ ఉభయసభలు లైన్ క్లియర్ చేసినా..వైసీపీ మాత్రం మావిగన్ స్లోగన్ బలంగా వినిపిస్తోంది. ఏపీ రాజధానిగా అమరావతికి హోదా దక్కిందన్న సంతోషం దక్కిందో లేదో..వైసీపీ క్యాపిటల్ ఫైట్‌కు తెరలేపింది. సరే అది ఎప్పటికీ ఉండే ముచ్చటే అనుకుంటే..సీనియర్ రాజకీయ నేత మాజీమంత్రి మైసూరారెడ్డి ఒక బాంబు పేల్చారు. ఏపీలో రాజధాని పరిణామాలు, రాజకీయాలు చూస్తుంటే గ్రేటర్ రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం తప్పదని అనిపిస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు.ఏపీలో రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన సమయంలో ఆనాటి కేంద్ర ప్రభుత్వం నియమించిన శివరామకృష్ణన్ కమిషన్ చేసిన సిఫార్సులను గుర్తు చేశారు. అమరావతి ప్రాంతాన్ని కానీ విజయవాడ గుంటూరును కానీ రాజధానిగా ఎంపిక చేయొద్దని శివరామకృష్ణన్ కమిషన్ కీలక సూచనలు చేసిందంటున్నారు. దొనకొండ దగ్గర ఏకంగా 70 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని కూడా కమిషన్ చెప్పిందన్నారు. అంతే కాదు రాజధాని నిర్మాణం కోసం వ్యవసాయ భూములను తీసుకోవద్దని ప్రైవేట్ భూములు అంతకంటే తీసుకోవద్దని కమిషన్ చెప్పిందంటున్నారు.కానీ 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు పట్టుబట్టి మరీ వ్యవసాయ భూములు, పైగా ముంపు ప్రాంతం అయిన అమరావతిని ఎంపిక చేశారని మైసూరారెడ్డి విమర్శించారు. మావిగన్ పేరుతో జగన్ కొత్త ప్రతిపాదనలు చేయడం మరింత బాధాకరం అన్నారు. నాడు అమరావతికి ఓకే చెప్పి..ఆ తర్వాత మూడు రాజధానుల నినాదాన్ని ముందుకు తెచ్చారన్నారు. ఇప్పుడు మావిగాన్ అంటూ అర్థం పర్థం లేని మాటలు ఎందుకు అంటూ మండిపడ్డారు. శివరామ కృష్ణన్ కమిషన్ వద్దు అన్నచోటే ఈ ఇద్దరు నాయకులు రాజధాని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఈపాటికే గ్రేటర్ రాయలసీమ ఉద్యమాన్ని ప్రారంభించాల్సి ఉందని, వయసు కారణంగా ఆగిపోతున్నానని అంటున్నారు. కానీ రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై యువత స్పందించాలని వారు గ్రేటర్ రాయలసీమ నినాదంతో ఉద్యమించాలని మైసూరారెడ్డి పిలుపు ఇవ్వడం హాట్ టాపిక్‌గా మారింది.

గ్రేటర్ రాయలసీమ డిమాండ్ కొత్తేమీ కాదు. ఏపీ, తెలంగాణ విభజన సమయంలో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ రాయల తెలంగాణ కావాలని సోనియా గాంధీకి విన్నవించారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలను తెలంగాణతో కలిపితే అది ఒక బలమైన రాజకీయ శక్తిగా మారుతుందని ఆయన కోరారు. ఇక బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి లాంటి వాళ్లు ప్రత్యేక రాయలసీమ అంటూ దీక్షలు కూడా చేశారు. రాయలసీమ హక్కులు, నీళ్లు, నిధులు అంటూ కొన్నాళ్లు హడావుడి చేసి సైలెంట్ అయిపోయారు. గ్రేటర్ రాయలసీమ అంటూ మైసూరారెడ్డితో పాటు గంగుల ప్రతాప్‌రెడ్డి వంటి నేతలు గతంలోనే తెరమీదకు తెచ్చారు.ఆంధ్రప్రదేశ్ పర్యాటకంఒకప్పటి రాజధాని కర్నూలుతో పాటు మొత్తం రాయలసీమ ప్రాంతానికి ఇప్పటికీ అన్యాయం జరుగుతుందని చెబుతున్న నేతలు..కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలకు దక్షిణ కోస్తా జిల్లాలైన నెల్లూరు, ఒంగోలు జిల్లాలను కలిపి గ్రేటర్ రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం చేయాలన్నది వీరి ప్రధాన డిమాండ్. 2014లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు కూడా కొందరు సీమకు అన్యాయం జరుగుతోందని ఆందోళనలు చేపట్టారు. కానీ, 2019 నుంచి 2024 వరకు జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ల కాలంలో ఈ గళం పూర్తిగా మూగబోయింది. ఆ సమయంలో రాయలసీమ గురించి ఏ ఒక్కరూ నోరు మెదపలేదు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా..ఓ వైపు అమరావతికి చట్టబద్ధత దక్కిన వేళ..గ్రేటర్ రాయలసీమ నినాదాన్ని పొలిటికల్ స్క్రీన్‌పైకి తేవడం ఆసక్తికరంగా మారింది.

## కూటమి ధీమా వెనుక కథేంటి




ఒంగోలు, ఏప్రిల్ 8,ఏపీలో ఎన్నికలకు ఇంకా మూడేళ్ల టైమ్ ఉంది. కానీ రాబోయే ఎన్నికలపై ఇప్పటి నుంచే చర్చ జరుగుతోంది. కూటమి లాంగ్ లీవ్ అంటున్న చంద్రబాబు, పవన్.. వైసీపీ మళ్లీ రాదు గాక రాదు అని తెగేసి చెప్తున్నారు. వచ్చే టర్మే కాదు..రాబోయే 30ఏళ్ల వరకు కూడా వైసీపీకి అవకాశమే ఇవ్వము అన్నట్లుగా చెప్పుకొస్తున్నారు. థర్టీ ఇయర్స్ స్థిరమైన నాయకత్వం ఉండేలా ప్లాన్ చేస్తున్నామని అంటున్నారు సీఎం చంద్రబాబు.ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత, అసహనం కలిసి వస్తాయని వైసీపీ దింపుడు కళ్లం ఆశ పెట్టుకుని కూర్చుందని..అది జరగదని క్లియర్ కట్‌గా చెప్పేస్తున్నారు టీడీపీ అధినేత. గత ఎన్నికల కంటే కూటమి..ఎస్పెషల్‌గా టీడీపీ మెరుగైన స్థానంలో ఉన్నట్లుగా చెప్పుకుంటున్నారు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు చేసిన ఈ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చుట్టూ ఆసక్తికర చర్చ జరుగుతోందివైసీపీ మళ్లీ అధికారంలోకి రాదు. ఎలా పవర్‌లోకి వస్తారో చూస్తానంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రిపీటెడ్‌గా కామెంట్స్ చేస్తున్నారు. ఓ రకంగా వైసీపీకి ఛాలెంజ్ కూడా చేస్తున్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు కూడా సుత్తి లేకుండా సూటిగా చెప్పేస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేకత కలిసి వస్తుందన్న ఆశలు వద్దు. మీకు ఆ ఛాన్స్ ఇవ్వం. అంత సీన్ కూడా లేదంటున్నారు.రాబోయే 30 ఏళ్ల పాటు స్థిరమైన నాయకత్వం ఉండేలా మాస్టర్ స్కెచ్ వేస్తున్నామని..అలా అయితే ఏపీ డెవలప్‌మెంట్ అన్‌స్టాపబుల్ అన్నట్లుగా పరుగులు పెడుతుందని చెప్తున్నారు. వైసీపీ హయాంలో జరిగిన విధ్వంసం నుంచి కోలుకోవడానికే సమయం పడుతుందని..అలాంటిది ఏపీ మిగతా రాష్ట్రాలతో పోటీ పడేలా..దేశంలో అగ్రగామిగా నిలబడాలంటే..బలమైన, స్థిరమైన నాయకత్వం అవసరమని అంటున్నారుఅయితే ప్రభుత్వ వ్యతిరేకత మీదే వైసీపీ హోప్స్ పెట్టుకుందని ..కానీ అలా జరగనివ్వబోమని చెప్పడం ఇంట్రెస్టింగ్‌గా మారింది. బాబు ఇంత ఔట్ రైట్‌గా ఓ కామెంట్ చేయడం అంటే ఆశామాషీ కాదు. ఆయన థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీగా పాలిటిక్స్‌లో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన నాయకుడు. అలాంటి చంద్రబాబు తమ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత రాదు..రానివ్వమంటూ ధీమా వ్యక్తం చేయడం..ఇండైరెక్ట్‌గా ఫ్యాన్ పార్టీని ఛాలెంజ్ చేయడం పొలిటికల్ హాట్ టాపిక్‌గా మారిందఇంతకు బాబు ధైర్యం వెనుకున్న రహస్యం ఏంటన్నదే డిబేట్ పాయింట్ అవుతుంది. అధికారంలో ఉండి..పైగా ఇంకో మూడేళ్ల పాలన మిగిలి ఉండగానే..వైసీపీ ఎత్తులను పసిగట్టడం ఒక ఎత్తు అయితే..వైసీపీ పెట్టుకున్న ఆశలు అడిఆశలు అవుతాయని చెప్పడం మరో ఎత్తు. అయితే బాబు ఇంత కాన్ఫిడెంట్‌గా ఉండటానికి రీజనేంటి అన్నదే చర్చకు దారితీస్తోంది.నిజానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బాబు..చాలా జాగ్రత్త పడుతున్నారు. ఎక్కడా ప్రజా వ్యతిరేకత రాకుండా..ప్రతీ విషయంలో కేర్ తీసుకుంటున్నారు. ఎమ్మెల్యేల వనితీరు అయినా..అభివృద్ధి విషయంలో అయినా..సంక్షేమ పథకాలు అమలులో అయినా..రాజకీయ విమర్శల్లో కూడా ఎక్కడా చిన్న మిస్టేక్ జరగకుండా ఆచితూచి అడుగులు వేస్తున్నారు.ప్రజా వ్యతిరేకత రాకుండా ప్లాన్ చేసుకోవడం ఒక ఎత్తు అయితే..ఎప్పటికప్పుడు ప్రజలు కూటమి ప్రభుత్వం గురించి ఏమనుకుంటున్నారు? ఏ విషయంలో అసంతృప్తిగా ఉన్నారని పబ్లిక్ పల్స్ తెలుసుకుంటున్నారు. పైగా సంక్షేమ పథకాల విషయంలో ఇచ్చిన మాట ప్రకారం ఒకదాని తర్వాత మరో హామీని అమలు చేసుకుంటూ వస్తున్నారు.ఇప్పటికే కీలక పథకాలన్నింటిని గ్రౌండ్ చేశారు. మిగిలిన చిన్న చితక హామీలేమైనా ఉంటే ఎన్నికల నాటికి అవి కూడా ఇంప్లిమెంట్ చేసే ఆలోచనలో ఉన్నారట. ఈ అన్ని విషయాలపై బేరీజు వేసుకుని..క్షేత్రస్థాయిలో పరిస్థితులను తెలుసుకున్నాకే చంద్రబాబు భరోసా పెరిగిందన్న టాక్ వినిపిస్తోంది. ఏదైనా వైసీపీని టార్గెట్ చేస్తూ టీడీపీ అధినేత చేసిన వ్యాఖ్యలు అయితే ఏపీ పాలిటిక్స్‌లో ఇంట్రెస్టింగ్ డిస్కషన్‌కు దారితీశాయి.

## టిప్పు సూల్తాన్ సర్కిల్ వివాదం,.. మళ్లీ మొదటికి

కడప, ఏప్రిల్ 8, రాయలసీమ నడిబొడ్డున ఉన్న కడప నగరంలో టిప్పు సుల్తాన్ పేరుతో ఒక సర్కిల్‌ను ఏర్పాటు చేయాలని జరుగుతున్న ప్రయత్నాలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీస్తున్నాయి. భారత చరిత్రలో అత్యంత వివాదాస్పద వ్యక్తిగా ముద్రపడిన టిప్పు సుల్తాన్ పేరును ప్రజా ప్రదేశాలకు పెట్టడం సరికాదని పలు హిందూ సంఘాలు , భారతీయ జనతా పార్టీ గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి చర్యలు మతపరమైన విభేదాలను సృష్టించే కుట్రలో భాగమని బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి ఆరోపించారు. టిప్పు సుల్తాన్ తన పాలనలో హిందూ సమాజంపై దాడులు చేశారని, దేవాలయాలను ధ్వంసం చేయడమే కాకుండా వేలాది మందిని బలవంతంగా మతమార్పిడి చేశారని బిజెపి నాయకులు గుర్తు చేస్తున్నారు. అటువంటి వ్యక్తిని గొప్పగా చిత్రీకరించడం భావ్యం కాదని, ఇది స్థానిక ప్రజల సెంటిమెంట్లను గాయపరచడమేనని వారు వాదిస్తున్నారు. గతంలో ఇదే జిల్లాలోని ప్రొద్దుటూరులో కూడా ఇటువంటి ప్రయత్నం జరిగినప్పుడు, హిందూ సమాజం తిరుగుబాటుతో అది ఆగిపోయిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఇటువంటి సున్నితమైన అంశాల్లో కఠినంగా వ్యవహరించాలని, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను అడ్డుకోవాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. కావాలనే సమాజంలో చీలిక తెచ్చేందుకు కొందరు ఇటువంటి ప్రతిపాదనలను తెరపైకి తెస్తున్నారని, దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి శాంతిభద్రతలను కాపాడాలని బాధితులు , సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు. ఈ వివాదంతో, కడప మున్సిపల్ కమిషనర్ , జిల్లా కలెక్టర్ ఈ ప్రతిపాదనకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వకూడదని బిజెపి డిమాండ్ చేస్తోందది. స్థానిక ప్రజల మనోభావాలను గౌరవించాలని కోరుతోంది. టిప్పు సుల్తాన్ మద్దతుదారులు ఆయనను బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకగా పోరాడిన మొట్టమొదటి పాలకుల్లో ఒకరిగా చూస్తారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించిన మైసూరు పులి గా, దేశభక్తుడిగా ఆయనను గౌరవిస్తూ, ఆ జ్ఞాపకార్థం సర్కిల్‌కు ఆయన పేరు పెట్టాలని కోరుతుంటారు. కడప , ప్రొద్దుటూరు ప్రాంతాల్లో ముస్లిం జనాభా గణనీయంగా ఉంది. తమ సామాజిక వర్గానికి చెందిన ఒక చారిత్రక వీరుడి పేరును ఒక సర్కిల్‌కు పెట్టాలనేది ఆయా ప్రాంతాల్లోని ముస్లిం పెద్దలు మరియు నాయకుల దశాబ్దాల కాలం నాటి కోరిక. దీనిని మత సామరస్యానికి మరియు తమ గుర్తింపుకు చిహ్నంగా వారు భావిస్తారు. చారిత్రక ఆధారాల ప్రకారం టిప్పు సుల్తాన్ కుటుంబానికి కడపతో సంబంధం ఉంది.

## ఎందుకు జూన్ 2024 తీసుకున్నారు...

విజయవాడ ఏప్రిల్ 8, ఏపీప్రజల ఆకాంక్ష నెరవేరింది. రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత లభించింది. ఏపీ ఏకైక రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ.. ఏపీ పునర్విభజన చట్టం 2014 సవరిస్తూ తీసుకొచ్చిన బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేయగా.. న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. 2024 జూన్ రెండు నుంచి ఏపీ రాజధానిగా అమరావతిని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది. అమరావతి గెజిట్ నోటిఫికేషన్ లో 2024 జూన్ రెండు నుంచి రాజధానిగా గుర్తించినట్టు పేర్కొనడంపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. అదే తేదీ నుంచి ఎందుకు అని సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.2014లో రాష్ట్ర విభజన జరిగింది. ఉమ్మడి ఏపీకి హైదరాబాద్ రాజధానిగా ఉండేది.

అయితే విభజన తర్వాత కూడా అంటే 2014 నుంచి 2024 వరకు పదేళ్లపాటు రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ను ఉంచారు. అయితే ఆ గడువు 2024 జూన్ 2 తో ముగిసింది. ఈ క్రమంలోనే 2024 జూన్ రెండు నుంచి అమరావతి ఏకైక రాజధానిగా పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది.అయితే ఈ నిర్ణయం వెనుక రెండు కారణాలు ఉన్నాయి. ఉమ్మడి రాజధానిగా హైదరాబాదుకు ఇచ్చిన గడువు ముగియడం ఒకటి అయితే.. మూడు రాజధానుల ఎపిసోడ్ కు చెక్ పెడుతూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అయింది. రాబోయే రోజుల్లో ఎలాంటి వివాదాలు లేకుండా చట్ట సవరణపై స్పష్టత ఇచ్చారు. ఒకవేళ భవిష్యత్తులో రాజధాని అమరావతి ఏవైనా మార్పులు, చేర్పులు చేయాలంటే పార్లమెంటుకు మాత్రమే అధికారం కట్టబెట్టారు. శాసనసభలో సవరణ చేసి మార్పు చేస్తామంటే కుదిరే పని కాదు.అయితే అంతా మూడు రాజధానులకు చెక్ పెట్టాలన్న ఉద్దేశంతోనే అమరావతికి చట్టబద్ధత కల్పించారని భావించారు. కానీ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ కు ఉన్న గడువు ముగిడంతోనే ఈ కీలక నిర్ణయం తీసుకున్నారన్న విషయం చాలామందికి తెలియదు. ఎంతవరకు మూడు రాజధానులకు చెక్ పెట్టాలన్న ఉద్దేశంతోనే.. కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అనుకున్నారు. కానీ 2024 జూన్ 2 తో హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు ముగిసిందని కేవలం కొద్ది మందికి మాత్రమే తెలుసు

## అంతర్జాతీయ హోటల్ గా రుషికొండ

విశాఖపట్టణం ఏప్రిల్ 8, రుషికొండ భవనాల అదృష్టం త్వరలో మారబోతోంది. ఈ ప్యాలెస్‌ను ఏ విధంగా ఉపయోగించుకోవాలనే అంశంపై కేబినెట్ సబ్ కమిటీ కసరత్తును ముగించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఈ భవనాలను ప్రజాధనానికి భారంగా కాకుండా, ప్రభుత్వానికి ఆదాయం తెచ్చే వనరుగా మార్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నెల 10న జరగనున్న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకుని, అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది.గతంలో రుషికొండపై ఉన్న హరిత రిసార్ట్స్ ద్వారా ప్రభుత్వానికి ఏడాదికి సుమారు 7 కోట్ల రూపాయల ఆదాయం వచ్చేది. కానీ ప్రస్తుతం నిర్మించిన ప్యాలెస్ నిర్వహణకే నెలకు 25 లక్షల రూపాయల వరకు ఖర్చవుతోంది. విద్యుత్ ఛార్జీలు, ఇతర నిర్వహణ ఖర్చులు కలిపి ఏడాదికి 3 కోట్లకు పైగా ప్రజాధనం ఖర్చవుతుండటంతో, ప్రభుత్వం దీనిని ప్రోపర్ యుటిలైజేషన్ చేయాలని నిర్ణయించింది. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, సుమారు 1517 మంది నుంచి సేకరించిన సూచనల ఆధారంగా ప్రభుత్వం ఒక ప్రణాళికను రూపొందించింది. రుషికొండ ప్యాలెస్ నిర్వహణకు ప్రపంచస్థాయి గుర్తింపు ఉన్న ×తాజ్ గ్రూప్, ఎట్మాస్ఫియర్ కోర్, లీలా, ఫెమా వంటి నాలుగు ప్రముఖ సంస్థలు ఆసక్తి కనబరిచాయి. ఈ భవనాలను ఒక విలాసవంతమైన హోటల్ లేదా రిసార్ట్‌గా మార్చడం ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది. ఈ నాలుగు గ్రూపుల్లో ఒకదానికి నిర్వహణ బాధ్యతలు అప్పగించి, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్యాలెస్‌ను కమర్షియల్ ప్రయోజనాల కోసం వినియోగించుకున్నప్పటికీ, సామాన్య ప్రజలు కూడా ఆ భవనాలను సందర్శించేలా నిబంధనలు రూపొందిస్తున్నారు. ఇది కేవలం ఒక రహస్య బంగ్లాగా మిగిలిపోకుండా, విశాఖ పర్యాటకంలో ఒక భాగంగా మార్చాలని కేబినెట్ సబ్ కమిటీ ప్రతిపాదించింది. ప్రభుత్వానికి ఆదాయం రావడంతో పాటు, ప్రజలకు కూడా దీని వల్ల ప్రయోజనం ఉండాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈనెల 10న కేబినెట్ ఆమోదం పొందిన వెంటనే ఈ విలాసవంతమైన భవనాల కొత్త రూపం ఖరారు కానుంది.

# పుచ్చకాయ తిన్న వెంటనే ఈ పదార్థాలు తింటే అంతే సంగతులు.. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!



వేసవి వచ్చిందంటే చాలు... దాహార్తిని తీర్చే చల్లని పుచ్చకాయ గుర్తొస్తుంది. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి, శరీరాన్ని హైడ్రేట్ చేసుకోవడానికి పుచ్చకాయ ఒక అద్భుతమైన వరం. రుచికరంగా ఉండటమే కాదు, ఈ పండులో నీటి శాతం దాదాపు 92% వరకు ఉంటుంది. విటమిన్లు ం, అ, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలకు ఇది మంచి వనరు. గుండె ఆరోగ్యానికి, చర్మ సౌందర్యానికి, కంటి చూపుకు కూడా పుచ్చకాయ ఎంతో మేలు చేస్తుంది. తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది మంచి ఎంపిక. అయితే, ఇంత ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని అనారోగ్య సమస్యలు తప్పవని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామందికి తెలియని విషయం ఏమిటంటే, పుచ్చకాయ తిన్న వెంటనే కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ దెబ్బతిని, కడుపు సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమయ్యే పండు. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే ఇతర పదార్థాలతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో అసౌకర్యం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. పుచ్చకాయ తిన్న వెంటనే ఏమేమి తినకూడదంటే: నీళ్లు తాగడం: పుచ్చకాయలో ఇప్పటికే నీటి శాతం చాలా ఎక్కువ. దీన్ని తిన్న వెంటనే మళ్ళీ నీళు తాగడం వల్ల కడుపులో నీటి నిల్వ మరింత పెరిగి, జీర్ణ ఎంజైమ్స్ పలుచబడిపోతాయి. దీనివల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి, పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల వరకు నీళ్లు తాగడం మానుకోవాలి. పాల ఉత్పత్తులు: పుచ్చకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. పాల పదార్థాలు, పుచ్చకాయ కలిసినప్పుడు కడుపులో రసాయన ప్రతిస్పందన జరిగి, జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు లేదా లూజ్ మోషన్స్ వంటి సమస్యలు రావొచ్చు. అందుకే పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట లేదా రెండు గంటల వ్యవధి ఇచ్చి పాల ఉత్పత్తులు తీసుకోవడం మంచిది. ఖీవఇనీఎవనిటవట రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు"పోటీన్ అధికంగా ఉండే ఆహారాలు: పప్పులు, మాంసం, చేపలు వంటి ప్రోటీన్ ఎక్కువగా ఉండే పదార్థాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. పుచ్చకాయ త్వరగా జీర్ణమై, కడుపులో నుంచి ముందుకు కదలడానికి సిద్ధంగా ఉంటుంది. ఇలాంటి సమయంలో నెమ్మదిగా జీర్ణమయ్యే ప్రోటీన్ ఫుడ్స్ తీసుకుంటే, పుచ్చకాయ జీర్ణ క్రియకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది కడుపులో అజీర్ణం, పులియడం), గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలకు దారితీస్తుంది. జిడ్డుగా ఉండే ఆహారాలు: వేపుళ్ళు, ఫ్రైడ్ ఫుడ్స్, మిఠాయిలు వంటి జిడ్డుగా ఉండే లేదా కొవ్వు అధికంగా ఉండే పదార్థాలు కూడా పుచ్చకాయ తిన్న వెంటనే తీసుకోకూడదు. కొవ్వు పదార్థాలు చాలా నెమ్మదిగా జీర్ణమవుతాయి. పుచ్చకాయ త్వరగా జీర్ణమయ్యే ప్రయత్నంలో ఉండగా, ఈ కొవ్వు పదార్థాలు జీర్ణ వ్యవస్థను మరింత నెమ్మదిస్తాయి. దీనివల్ల కడుపులో భారంగా అనిపించడం, అజీర్ణం, అసౌకర్యం వంటివి కలుగుతాయి. ఇతర పండ్లు: చాలామంది పండ్లను కలిపి తినడం చేస్తుంటారు. అయితే, పుచ్చకాయను ఎప్పుడూ విడిగా తీసుకోవడం ఉత్తమం అని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పుల్లగా ఉండే పండ్లు లేదా త్వరగా జీర్ణమయ్యే ఇతర పండ్లతో కలిపి వెంటనే తినకూడదు. వివిధ పండ్లు వేర్వేరు సమయాల్లో, వేర్వేరు రేట్లలో జీర్ణమవుతాయి. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమవుతుంది. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే లేదా ఆమ్లత్వం ఎక్కువగా ఉండే పండ్లతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో పులియబెట్టే ప్రక్రియ జరిగి, గ్యాస్, కడుపు నొప్పి, అజీర్ణం వంటి సమస్యలు రావొచ్చు. పండ్లు తినేటప్పుడు ఒకే రకం పండు తినడం లేదా పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట వ్యవధి ఇవ్వడం ఉత్తమం. ఎంతో ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని ఇబ్బందులు తప్పవు. పుచ్చకాయలోని పూర్తి ప్రయోజనాలను పొందాలంటే, అది తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల నుంచి ఒక గంట వరకు ఏమీ తినకుండా ఉండటం మంచిది. ఈ చిన్న జాగ్రత్త పాటించడం వల్ల మీ జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది, పుచ్చకాయలోని పోషకాలు శరీరానికి పూర్తిగా అందుతాయి. పుచ్చకాయను ఆస్వాదిస్తూనే, ఈ జాగ్రత్తలు పాటించి ఆరోగ్యంగా ఉండండి!

# అందంతో పాటు ఆరోగ్యం కావాలంటే ఈ జ్యూస్ తాగండి!



సహజంగా ఆకుకూరల్లో లభించే పోషకాలు, మిటమిన్లు ఇతర ఏ కూరగాయల్లోనూ అంతగా లభించవు. ఆకు కూరలు తినడం ఆరోగ్యానికి మంచిది అని డాక్టర్లు చెబుతుంటారు..మరి అవే ఆకు కూరలను జ్యూస్ చేసుకొని తాగితే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఆకుకూరలలో పాలకూరకు ఒక ముఖ్యమైన స్థానం ఉంది. పాలకూర పుష్కలంగా పోషకాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. పాలకూర జ్యూస్ తో ఈ సమస్యలకు చెక్ పాలకూరను జ్యూస్ చేసుకొని తాగడం వలన మనకు పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్లు కావలసినన్ని లభిస్తాయి.. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయి ,చర్మం పొడిబారకుండా ,ముడతలు రాకుండా కాపాడతాయి. పాలకూరలో మిటమిన్ ఏ కంటి చూపు సమస్య ఉన్నవారికి, రే చీకటితో బాధపడేవారికి ఉపయోగపడుతుంది . కాబట్టి పాలకూర జ్యూస్ తాగడం వలన ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చు. పాలకూర జ్యూస్ తో హైబీపీ నియంత్రణ పుట్టిన పసి పిల్లలకు పాలిచ్చే తల్లులకు పాల ఉత్పత్తి పెరగడం కోసం పాలకూర జ్యూస్ తాగితే ప్రయోజనం ఉంటుంది. పాలకూర జ్యూస్ వలన పాల ఉత్పత్తి పెరుగుతుంది.. పాలకూర జ్యూస్ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందడమే కాకుండా రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. పాలకూరలో పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి . ఇది హైపర్ టెన్షన్ ను తగ్గిస్తుంది గుండె ఆరోగ్యానికి పాలకూర జ్యూస్ మెదడు పనితీరుని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని అరికడుతుంది. కాలేయ వ్యాధులను దూరం చేస్తుంది. మలబద్ధక సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది.పాలకూర జ్యూస్ ను డైలీ కాకపోయిన్ వారంలో ఒకటి రెండు సార్లు తాగితే క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు ముందుగానే జాగ్రత్త పడొచ్చని వైద్య నిపుణులు చెప్తున్నారు. పాలకూర జ్యూస్ తాగటం గుండె సంబంధిత వ్యాధుల నుండి విముక్తి కలిగిస్తుంది. బార్లీ నీళ్ళతో బీపీ, షుగర్ కంట్రోల్.. ఇంకా బోలెడు బెనిఫిట్స్.. వదిలిపెట్టొద్దు! పాలకూర జ్యూస్ తో అందం, ఆరోగ్యం పాలకూర జ్యూస్ తో చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టుకు బలం చేకూరుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.త్వరగా వృద్ధాప్య ఛాయలు రాకుండా ఉంటాయి. పాలకూర జ్యూస్ మన చర్మం ముడతలు రాకుండా చేస్తుంది.అందం, ఆరోగ్యం రెండింటినీ ఇచ్చే పాలకూరను జ్యూస్ రూపంలోనూ, స్మూతీ రూపంలోనూ చేసుకుని తీసుకుంటే మంచిది.

# నల్ల శనగల ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అసలే వదిలిపెట్టరు! ః

మన శరీర ఆరోగ్యానికి దోహదం చేసే ఆహారాలలో నల్ల శనగలు ఒకటి . నానబెట్టిన నల్లశనగలు ఒక వంద గ్రాములు కనుక మీరు తిన్నట్లయితే శక్తి పెరిగి జీర్ణవ్యవస్థ మెరుగుపడి కండరాలు బలంగా మారుతాయి. ఆ రోజంతా మంచి ఎనర్జీతో ఉత్సాహంగా ఉంటారు . అంతేకాదు మీ శరీరానికి కావలసిన అన్ని రకాల ప్రోటీన్లు ఈ నల్ల శనగలలో పుష్కలంగా ఉండటం వలన అలసట రాదు. నల్ల శనగలతో ఆరోగ్యం అధిక బరువుతో, చెడు



కొలెస్ట్రాల్ కలిగి ఇబ్బంది పడుతున్న వారికి సన్న బడటానికి, అధిక బరువుతో పాటు కొలెస్ట్రాల్ తగ్గడానికి నానబెట్టిన నల్ల శనగలు బాగా దోహదపడతాయి. మలబద్ధక నివారణకు మంచి ఉపయోగం ఉంటుంది. నల్ల శనగలలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. రోజు ఒక అరకప్పు నానబెట్టిన నల్ల శనగలు ఒక వారం రోజుల పాటు క్రమం తప్పకుండా తింటే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యం, బ్లడ్ షుగర్ కు నల్ల శనగలు నల్ల శనగలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మిటమిన్ బీ 6, మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉండి మెదడు మరియు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచటం కోసం నల్ల శనగలు ఉపయోగపడుతున్నాయి. బ్లడ షుగర్ ని నియంత్రించేందుకు నల్ల శనగలు అత్యద్భుతంగా పనిచేసే మంచి ఆహారంగా చెప్పుకోవచ్చు. కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలకు ఉపశమనం కలుగుతుంది.. ముఖ్యంగా మల బద్ధకంతో బాధపడేవారికి మంచి ఫలితాలు ఉంటాయి.. నల్ల శనగలతో ఈ లాభాలు కూడా నల్ల శనగలతో గుండెకు రక్త ప్రసరణ బాగా జరిగి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. నరాల బలహీనత ఉన్న వారికి దివ్య ఔషధంగా ఇది ఉపయోగపడుతుంది. ఎన్నో మానసిక సమస్యలకు, నరాల బలహీనత, నరాల సమస్యలకు నల్ల శనగలు ఉపయుక్తం. నానబెట్టిన నల్ల శనగలు తింటే మంచి రిజల్ట్ వస్తుందని చెప్తున్నారు. ఖీవఇనీఎవనిటవట ఈనీతీ జనీబీ "పాకిస్థాన్ కు బిగ్ షాక్.. రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు" 2-3 లీటర్లు 1-2 లీటర్లు 4-5 లీటర్లు సరిపడా తాగితే చాలు శక్తికి నల్ల శనగలు శనగలు కాల్షియం, ఫాస్ఫరస్ వంటి మంచి పోషకాలను కలిగి ఉండటం వల్ల ఎముకలు బలంగా ఉంటాయి. శనగలు చర్మ ఆరోగ్యానికే కాదు, జుట్టు ఆరోగ్యానికి కూడా దోహదం చేస్తుంది. శనగలు శరీరానికి తగినంత శక్తిని ఇవ్వటానికి సహాయపడతాయి.

# ఎండాకాలం.. చల్లచల్లగా ఐస్ వేసిన జ్యూస్ లు తాగుతున్నారా? జాగ్రత్త!

ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. ఎండాకాలంలో చల్లచల్లని కూల్ కూల్ గా ఉండే జ్యూసులు తాగడాన్ని చాలామంది ఇష్టపడుతుంటారు. ఇంట్లో జ్యూసులు తయారు చేసుకోలేని వారు, బయట జ్యూస్ పాయింట్ల మీద ఆధారపడుతుంటారు. అయితే జ్యూస్ పాయింట్స్ వద్ద తయారు చేసే జ్యూసులు ఏమాత్రం మంచిది కాదని, వాటిలో వినియోగించే ఐస్ తో కూడా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రా ఐస్ వేసిన జ్యూస్ లతో అనారోగ్యాలు సాధారణంగా



మంచినీళ్లతో ఇంట్లో తయారు చేసుకునే ఐస్ క్యూబ్స్ బాగానే ఉంటాయి. కానీ బయట జ్యూస్ పాయింట్ల వద్ద దొరికే రా ఐస్ మాత్రం అనేక ఆరోగ్య ప్రమాదాలకు కారణమని చెప్పొచ్చు. దీనిని శుభ్రమైన నీళ్లతో తయారు చేయకపోవడం వల్ల, వీటిలో కలుషితాలు, మలినాలు ఉండే అవకాశం ఉంటుంది. రా ఐస్ లో హానికరమైన బ్యాక్టీరియా ఉండడంవల్ల ఇది అనేక రోగాలకు కారణమవుతుంది. . ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఐస్ వేసిన జ్యూస్ లతో ఈ అనారోగ్య సమస్యలు రా ఐస్ లో నోరో వైరస్, ఈకోలీ వంటి బ్యాక్టీరియా ఉంటాయి. ఇవి వ్యాధి కారకాలుగా చెప్పవచ్చు. అయితే ఈ రా ఐస్ తో తయారు చేసిన జ్యూసులు తాగినప్పుడు జీర్ణ సంబంధితమైన సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. వీటితో గొంతు నొప్పి, దగ్గు, జలుబు వంటి సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. వాంతులు , విరోచనాలు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు కూడా రావచ్చు. బయట జ్యూస్ పాయింట్ల వద్ద జ్యూస్ తాగొద్దు ఆస్తమా, బ్రాంకైటిస్, సైనస్ వంటి సమస్యలు ఉన్నవారు ఈ రా ఐస్ తో తయారు చేసినటువంటి జ్యూసులు తాగకుండా ఉంటేనే మంచిది. విపరీతమైన ఎండల్లో తీవ్రమైన దాహంతో ఉన్నవాళ్లు జ్యూస్ పాయింట్స్ వద్దకు వెళ్లి చల్ల చల్లగా వేసిన ఐస్ తో ఉన్న జ్యూస్లను ఒకటికి రెండు గ్లాసులు తాగుతూ ఉంటారు. ఇది తీవ్ర ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందని, సాధ్యమైనంత వరకు బయట జ్యూస్ లు తాగకుండా ఉంటేనే మంచిదని చెబుతున్నారు. ఒక జ్యూస్ లు మాత్రమే కాదు బయట రా ఐస్ తో తయారు చేసిన ఏ పానీయాలను తాగకుండా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు.

# ఐరన్, కాల్షియం లోపంతో బాధపడుతున్నారా.. అయితే ఈ సూపర్ ఫుడ్ ట్రై చేయండి!

మన సంప్రదాయ ఆహారంలో రాగులకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో, రాగులను రోజూవారీ ఆహారంలో విరివిగా ఉపయోగిస్తారు. వీటిని పేద ప్రజల ఆహారంగా భావించినప్పటికీ, పోషకాల విషయంలో ఇవి ఏ మాత్రం తక్కువ కాదు. నిజానికి, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న రాగులు, నేడు ఆరోగ్య స్పృహ కలిగిన వారి ఆహారంలో ఒక భాగంగా మారుతున్నాయి. రాగులు పోషకాల గని. వీటిలో కాల్షియం, ఐరన్ మాత్రమే కాదు, ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు , ఇతర ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. 100 గ్రాముల రాగులలో 344 మి.గ్రా కాల్షియం ఉంటుంది. ఐరన్ 3.9 మి.గ్రా, ఫైబర్ 11 గ్రాములు , ప్రోటీన్ 7.3 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 72 గ్రాములు, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్ వంటివి అధికంగా ఉంటాయి. దీనిలో బి విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు కూడా లభిస్తాయి. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" కాల్షియం పెంచడంలో సహాయం: రాగులు శరీరంలో కాల్షియం , ఐరన్ స్థాయిలను పెంచడానికి నిజంగానే సహాయపడతాయి. వీటిల్లో కాల్షియం చాలా ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇతర ధాన్యాలతో పోలిస్తే, రాగులలో 5 నుండి 10 రెట్లు ఎక్కువ కాల్షియం ఉంటుంది. పాలు, పాల ఉత్పత్తులు తినని వారికి రాగులు ఒక గొప్ప ప్రత్యామ్నాయం. కాల్షియం ఎముకలు , దంతాల ఆరోగ్యానికి చాలా అవసరం. పిల్లలు, వృద్ధులలో ఎముకలు బలహీనపడకుండా రాగులు సహాయపడతాయి. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులను నివారించడంలో కూడా ఉపయోగపడతాయి. కాల్షియం కండరాల సంకోచానికి కూడా అవసరం. రాగులు కండరాలు సక్రమంగా పనిచేయడానికి సహాయపడతాయి. ఐరన్ పెంపు రాగులలో ఐరన్ కూడా గణనీయమైన మొత్తంలో ఉంటుంది. ఇది రక్తహీనత (అనీమియా) సమస్యను నివారించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళలు , పిల్లలలో ఐరన్ లోపం సర్వసాధారణం. రాగులను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఐరన్ స్థాయిలను పెంచుకోవచ్చు. ఐరన్ శరీరంలోని కణాలకు ఆక్సిజన్‌ను చేరవేయడానికి అవసరం. తగినంత ఐరన్ లేకపోతే, అలసట, నీరసం వంటి సమస్యలు వస్తాయి. రాగులు ఐరన్ స్థాయిలను పెంచి, శక్తిని అందిస్తాయి. ఐరన్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతుంది. రాగులు శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

## ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా?

ఖర్జూరం.. తీయటి రుచికి, మెత్తటి స్పర్శకు మారుపేరు. ఎడారి ప్రాంతపు బంగారంగా పిలువబడే ఈ ఫలం ఎన్నో పోషక విలువలతో నిండి ఉంటుంది. తక్షణ శక్తిని అందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే చాలామంది ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటారు. అయితే, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. లేదంటే కొన్ని ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎవరు ఆ ఖర్జూరం తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర స్థాయిల పెంపు: ఖర్జూరంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) అధికంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఒకవేళ తినాలనిపిస్తే, వైద్యుల సలహా మేరకు చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. వారి డైట్‌లో భాగంగా ఇతర ఆహారాలను బ్యాలెన్స్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఊబకాయంతో బాధపడుతున్నవారు: ఖర్జూరంలో కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఒక సాధారణ సైజు ఖర్జూరంలో సుమారు 20-25 కేలరీలు ఉంటాయి. అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నవారు ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వారి బరువు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా చాలా తక్కువ మొత్తంలో తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ తీసుకోవాలనుకుంటే, వారి రోజువారీ కేలరీల లెక్కల్లో దాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు పెంపు. ఖర్జూరంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులకు ఇది మంచిదే అయినప్పటికీ, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా హైపర్‌కలేమియాతో బాధపడుతున్నవారు ఎక్కువ పొటాషియం తీసుకోవడం ప్రమాదకరం. వారి శరీరంలోని మూత్రపిండాలు అదనపు పొటాషియంను సమర్థవంతంగా తొలగించలేవు. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఇలాంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తినే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.

# స్పోర్ట్స్ న్యూస్

# ఎంఐ-ఆర్ఆర్: మా ఓటమికి బౌలర్లే ప్రధాన కారణం.. హార్దిక్ పాండ్య

ఐపీఎల్ 2026 సీజన్ ఉత్కంఠగా కొనసాగుతోంది. మంగళవారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ పరాజయం పాలైంది. దీంతో ఆడిన మూడు మ్యాచుల్లో రెండింట్లో ఓడి పాయింట్ల పట్టికలో ఏడో స్థానానికి చేరింది. వర్షం కారణంగా రాజస్థాన్ రాయల్స్-ఎంఐ మ్యాచ్‌ను 11 ఓవర్లకు కుదించిన విషయం తెలిసిందే. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆర్ఆర్.. విధ్వంసం సృష్టించింది.



11 ఓవర్లకు 3 వికెట్లు కోల్పోయి ఏకంగా 150 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఛేదనలో ఎంఐ బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. దీంతో ఆర్ఆర్‌పై 27 పరుగుల తేడాతో ఎంఐ ఓటమిపాలైంది. అయితే ఈ పరాజయంపై ఎంఐ కెప్టెన్ హార్దిక్ పాండ్య స్పందించాడు.'రాజస్థాన్ రాయల్స్‌పై ఓటమికి పూర్తి బాధ్యత బౌలింగ్ యూనిట్‌దే. మా జట్టు ఓటమిలో బ్యాటర్ల తప్పేమీ లేదు. లక్ష్యం ఎక్కువగా ఉండటంతో మొదటి బంతి నుంచే మాకు భారీ షాట్లు ఆడాల్సిన అవసరం ఏర్పడింది. అయితే మేం బౌలింగ్‌లోనే సరిగ్గా రాణించలేదు. నాతో సహా మా బౌలింగ్ యూనిట్ మొత్తం విఫలమైంది. ఈ ఓటమికి బౌలర్లే ప్రధాన కారణం. కనీసం ఐదు బంతులైనా సిక్సర్లు వెళ్లకుండా కట్టడి చేయాల్సింది. అప్పుడు మేం పోరాడేందుకు అవకాశం లభించేది' అని హార్దిక్ వెల్లడించాడు.'రాజస్థాన్ రాయల్స్ జట్టు గొప్పగా ఆడింది. ఆ జట్టు ఓపెనర్లు తొలి రెండు ఓవర్లలోనే గేమ్‌ను మా నుంచి లాగేసుకున్నారు. ఆ తర్వాత ఇన్నింగ్స్‌ను చక్కదిద్దేందుకు మేం ప్రయత్నించినా.. ఫలితం మాత్రం దక్కలేదు' అని హార్దిక్ పాండ్య వివరించాడు. కాగా తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్ఆర్ 11 ఓవర్లకు 150 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్(77), వైభవ్ సూర్యవంశీ(39) విధ్వంసం సృష్టించారు. బుమ్రా వేసిన తొలి ఓవర్లోనే వైభవ్ రెండు సిక్సర్లు బాదేశాడు. 151 పరుగుల లక్ష్య ఛేదనలో ముంబై తేలిపోయింది. 9 వికెట్లు కోల్పోయి 123 పరుగులకే పరిమితమైంది. సీనియర్ బౌలర్లు బుమ్రా, బౌల్ట్, శార్దూల్ ఠాకూర్, దీపర్ చాహర్ ఘోరంగా విఫలమయ్యారు. ఈ విజయంతో రాజస్థాన్ హ్యాట్రిక్ గెలుపులు సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

# వరుస ఓటములతో కష్టాల్లో ఉన్న సీఎస్కేకు.. మరో బిగ్ షాక్!

గతేడాది మాదిరిగానే ఐపీఎల్2026లోనూ చెన్నై సూపర్ కింగ్స్‌కు ఏదీ కలిసిరావడం లేదు. ఇప్పటి వరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ రుతురాజ్ సేన పరాజయం పాలైంది. ఈ సీజన్‌లో తొలి విజయం కోసం చెన్నై జట్టు తీవ్రంగా పోరాడుతోంది. మరోవైపు సీఎస్కే స్టార్ ధోని తో పాటు పవర్ హిట్టర్ డెవాల్డ్ బ్రెవిస్ గాయాల కారణంగా జట్టుకు దూరమయ్యారు. వీరిద్దరు లేని లోటు జట్టులో స్పష్టంగా కనిపిస్తోంది.చెన్నై సూపర్ కింగ్స్ తమ తదుపరి మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. ఈనెల11న సీఎస్కే సొంతమైదానం చెపాక్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. ఢిల్లీతో జరగనున్న మ్యాచ్‌కు ధోని అందుబాటులో ఉంటాడని మేనేజ్‌మెంట్ తొలుత సంకేతాలు ఇచ్చింది. అతడు ఫిట్‌నెస్ టెస్టుకు కూడా హాజరుకానున్నట్లు తెలిపింది. కానీ, తాజా సమాచారం ప్రకారం ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగే మ్యాచ్‌కు కూడా ఈ మిస్టర్ కూల్ దూరం కానున్నట్లు తెలుస్తోంది.ఓ స్పోర్ట్స్ మీడియా కథనం ప్రకారం.. ధోని పూర్తిగా కోలుకుని ఫిట్‌నెస్ సాధించడానికి ఇంకో వారం పట్టనున్నట్లు తెలుస్తోంది. కోల్‌కతా నైట్ రైడర్స్(ఐఐఖీ)తో ఏప్రిల్ 14న జరిగే మ్యాచ్ నాటికి ధోని అందుబాటులోకి రానున్నట్లు సమాచారం. మరోవైపు దక్షిణాఫ్రికా బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్ పరిస్థితి మెరుగుపడుతోందని సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ అన్నారు. ఢిల్లీతో జరిగే మ్యాచ్‌కు బ్రెవిస్ అందుబాటులో ఉంటాడని తాము ఆశిస్తున్నామని ఆయన తెలిపారు.



# అభిమానుల మనసు గెలిచిన ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్య

ఆటల్లో గెలుపోటములు సహజం. అయితే క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించినప్పుడే ఆటగాళ్లు నిజమైన విజేతలుగా నిలుస్తుంటారు. అలానే చాలా సందర్భాల్లో కొందరు క్రీడాకారులు తమదైన చర్యలతో అభిమానుల మనసు గెలుస్తుంటారు. తాజాగా ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య చేసిన పనికి అందరూ ఫిదా అయ్యారు. 'ఇది కదా క్రీడా స్ఫూర్తి' అంటూ అతడిపై



ప్రశంసల వర్షం కురిపించారు. ఇంతకీ హార్దిక్ పాండ్య ఏం చేశాడు, ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం...ఐపీఎల్-2026లో రాజస్థాన్ రాయల్స్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ అదరగొడుతున్నాడు. ఇప్పటికే చెన్నై, గుజరాత్ జట్లపై మెరుపు ఇన్నింగ్స్ ఆడిన వైభవ్.. తాజాగా ముంబై ఇండియన్స్‌తో మంగళవారం నాటి మ్యాచ్‌లోనూ విధ్వంసకర బ్యాటింగ్‌తో అలరించాడు. కేవలం 14 బంతుల్లోనే 39 పరుగులు సాధించాడు. ఈ మ్యాచ్‌లో వైభవ్.. ముంబై స్టార్ జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో రెండు సిక్సర్లు బాదడం హైలైట్‌గా నిలిచింది.ఈ మ్యాచ్‌లో ముంబైపై 27 పరుగుల తేడాతో రాజస్థాన్ గెలిచి హ్యాట్రిక్ విజయం నమోదు చేసింది. రాజస్థాన్ చేతిలో ముంబై పరాజయం పాలైనప్పటికీ.. 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ ప్రదర్శించిన అసాధారణ బ్యాటింగ్‌కు ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఫిదా అయ్యాడు. మ్యాచ్ ముగిసిన అనంతరం వైభవ్ సూర్యవంశీని దగ్గరకు పిలిచి ప్రత్యేకంగా అభినందించాడు. అతడి భుజం తడుతూ.. గుండెపై చేయి వేసి.. 'ఈ గుండె గట్టిదిరా బుడ్డోడా' అన్నట్లుగా రియాక్షన్ ఇచ్చాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.హార్దిక్ పాండ్య మాట్లాడుతూ వైభవ్ సూర్యవంశీని ఆకాశానికెత్తాడు. 'ఈ 15 ఏళ్ల కుర్రాడు ఆడిన ఆట తీరు చాలా ఆశ్చర్యంగా ఉంది. రాజస్థాన్‌తో మ్యాచ్ కోసం సిద్ధమవుతున్నప్పుడే వైభవ్ గురించి మా జట్టులో చర్చించుకున్నాం. వైభవ్ ఆడే విధానం, అతనిలోని ఆత్మవిశ్వాసం అద్భుతం. వైభవ్ భవిష్యత్తు మరిన్ని విజయాలతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను' అని పాండ్య తెలిపాడు. ప్రత్యర్థి జట్టులో ఉన్నప్పటికీ.. ఓ యువ ఆటగాడి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన హార్దిక్ తీరును నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

## ఫిట్‌నెస్ పేరుతో ఆటకు దూరమైన విదేశీ ప్లేయర్లపై చర్యలు తీసుకోవాలి: సునీల్‌గావస్కర్


ఐపీఎల్ 2026 రసవత్తరంగా కొనసాగుతోంది. అయితే విదేశీ ప్లేయర్ల గైర్హాజరు, వారి ఫిట్‌నెస్ సమస్యలు ప్రస్తుతం పెద్ద చర్చకు దారి తీశాయి. కోట్లు పెట్టి కొనుగోలు చేసిన విదేశీ ప్లేయర్లు.. జట్టులో చేరకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ ఈ విషయంపై ఘాటుగా స్పందించాడు. ఐపీఎల్‌లో తమ పాత్రను పూర్తిగా పోషించని విదేశీ ప్లేయర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.ఈ సీజన్‌లో పలువురు విదేశీ స్టార్ ప్లేయర్లు వివిధ కారణాలతో ఇంకా తమ జట్లలో చేరని విషయం తెలిసిందే. మిచెల్ స్టార్క్ గాయం నుంచి కోలుకుంటుండగా.. క్రికెట్ ఆస్ట్రేలియా ఇంకా అతడికి ఎన్ఓసీ ఇవ్వలేదు. మరోవైపు ప్యాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ తమ జట్లలో చేరినప్పటికీ మైదానంలోకి దిగలేదు. ఇక శ్రీలంక క్రికెట్ బోర్డు తమ ఆటగాళ్లకు ఎన్ఓసీ ఇవ్వలేమని తేల్చి చెప్పేసింది. హసరంగ, పతిరణ గాయాలతో ఇబ్బంది పడుతున్నారు. ఇవన్నీ ఒక ఎత్తు అయితే.. కామెరూన్ గ్రీన్ విషయం మరో ఎత్తు! ఈ సీజన్ వేలంలో గ్రీన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ ఏకంగా రూ.25.20 కోట్లకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడైన ప్లేయర్‌గా అతడు రికార్డు సృష్టించాడు. కానీ పనిభారాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రీన్‌ను కేవలం బ్యాటింగ్‌కే పరిమితం చేస్తున్నారు. ఈ విషయంపై కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానె కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. గ్రీన్‌ను ఉద్దేశించి సునీల్ గావస్కర్ కూడా ఘాటు వ్యాఖ్యలు చేశాడు.'ఒక మ్యాచ్‌లో ఓ బౌలర్ వేసేది నాలుగు ఓవర్లే. మరి వాళ్లు అలా చేయకుండా అడ్డుకుంటున్నదేంటి?. ఒకవేళ ఆటగాడు ఫిట్‌గా లేకుంటే టోర్నీకి ముందే వైదొలగాలి. మరో ప్లేయర్‌ను ఎంచుకునే అవకాశం ఫ్రాంచైజీకి ఇవ్వాలి. ఈ విషయాన్ని బీసీసీఐ తీవ్రంగా పరిగణించాలి. బీసీసీఐ రంగంలోకి దిగాలి. తొలి మ్యాచ్ నుంచే అందుబాటులో లేని ఆటగాళ్ల విషయంలో అమలు చేస్తోన్న నిబంధనల లాంటివే.. ఫిట్‌నెస్ పేరుతో మ్యాచ్‌లకు పూర్తిగా అందుబాటులో లేని ప్లేయర్ల కోసం ప్రవేశపెట్టాలి. పూర్తి అంకితభావంతో ఆడే ఆటగాళ్లు ఫ్రాంచైజీలకు కావాలి' అని గావస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు.

# బుమ్రా వేసిన తొలి బంతినే .. సిక్సర్ కొట్టిన సూర్యవంశీ..



గౌహతి: రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీతన పవర్ స్ట్రోక్స్‌తో సత్తా చాటాడు. ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో బెంబేలెత్తించాడు. బుమ్రా వేసిన తొలి బంతినే అతను సిక్సర్‌గా కొట్టాడు. అనుకున్నట్లే యువ బ్యాటర్ వైభవ్ తన స్ట్రోక్ ప్లేతో ఆకట్టుకున్నాడు. గౌహతిలో జరిగిన మ్యాచ్‌లో 27 రన్స్ తేడాతో ముంబైపై ఆర్ఆర్ జట్టు గెలిచింది. సూర్యవంశీ కేవలం 14 బంతుల్లో 39 రన్స్ చేశాడు. దాంట్లో అయిదు సిక్సర్లు, ఓ ఫోర్ ఉన్నాయి.వర్షం వల్ల 11 ఓవర్లకు కుదిరించిన ఈ మ్యాచ్‌లో వైభవ్, జైస్వాల్ తొలి వికెట్‌కు 80 రన్స్ జోడించారు. ఫస్ట్ ఓవర్‌లో జైస్వాల్ 24 రన్స్ చేయగా, ఇక రెండో ఓవర్‌లో తొలి బంతినే సూర్యవంశీ సిక్సర్‌గా మలిచాడు. మేటి బౌలర్ బుమ్రా ఆ బంతిని 131 కిలోమీటర్ల వేగంతో వేశాడు. బుమ్రాను తొలిసారి ఎదుర్కొన్న వైభవ్ నిర్భయంగా ఆ షాట్ ఆడాడు. మిడిల్ అండ్ లెగ్ లెన్త్‌లో పడిన ఆ బంతిని అవలీలగా మిడాన్ మీదుగా సిక్సర్ కొట్టాడు.ఈ మ్యాచ్‌లో బుమ్రా బౌలింగ్‌లో సూర్యవంశీ రెండు సిక్సర్లు బాదడం గమనార్హం. ఇక బౌల్ట్, శార్దూల్ బౌలింగ్‌లో కూడా సిక్సర్లు దంచాడు. ఫస్ట్ బాల్‌నే సిక్సర్‌గా కొట్టిన తర్వాత బుమ్రా నవ్వుకుంటూ వెనుదిగిరిపోయాడు. ఇక ఆ ఓవర్‌లో నాలుగో బంతిని అతను బ్యాక్‌వర్డ్ లెగ్ స్క్వేర్ మీదుగా సిక్సర్ బాదాడు. బుమ్రా వేసిన తొలి బంతినే వైభవ్ సిక్సర్ కొట్టడం వల్ల తనపై వత్తిడి తగ్గినట్లు జైస్వాల్ పేర్కొన్నాడు.ఈ మ్యాచ్‌లో జైస్వాల్ 32 బంతుల్లో 77 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, నాలుగు సిక్సర్లు ఉన్నాయి. 11 ఓవర్లలో ఆర్ఆర్ జట్టు 3 వికెట్ల నష్టానికి 150 రన్స్ చేయగా, ఆ లక్ష్య ఛేధనలో ముంబై జట్టు 9 వికెట్లు కోల్పోయి కేవలం 123 రన్స్ మాత్రమే చేసింది.

# ఈ కుర్రాడిని వెంటనే టీమిండియాలోకి తీసుకోవడం ఉత్తమం.. బీసీసీఐకి ఇర్ఫాన్ పఠాన్ సూచన




యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ పరుగుల వరద పారిస్తున్నాడు. ఐపీఎల్ 2026లోనూ అతడి విధ్వంసం కొనసాగుతోంది. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 14 బంతుల్లో 5 సిక్సర్లు, ఒక ఫోర్ సాయంతో ఏకంగా 39 పరుగులు చేశాడు. ఎంఐ దిగ్గజ బౌలర్ బుమ్రా వేసిన తొలి బంతికే సిక్సర్ బాది అందరినీ ఆశ్చర్యపర్చాడు. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్.. వైభవ్ సూర్యవంశీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అతడిని వెంటనే టీమిండియాలోకి తీసుకోవాలని బీసీసీఐకి సూచించాడు.'వైభవ్ సూర్యవంశీ ఓ యువ సంచలనం. 15 ఏళ్ల వయసులో వైట్ బాల్ క్రికెట్‌లో ఇలాంటి ప్రదర్శన మరెక్కడా చూడలేం. 'నేను గతేడాది బుమ్రా బౌలింగ్‌లో ఔటయ్యాను. ఇప్పుడు అతడి బౌలింగ్‌లో ఎక్కువ స్కోర్ చేసేందుకు ఎదురుచూస్తున్నాను' అని గతంలో సూర్యవంశీ చెప్పాడు. ఇప్పుడు నిజంగానే చెప్పిందే చేసి చూపించాడు. వైట్ బాల్ క్రికెట్‌లో బుమ్రాను ఎదుర్కోవడం చాలా కష్టం. కానీ వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు ఆ గోల్‌ను కూడా రీచ్ అయ్యాడు. కాబట్టి ఈ కుర్రాడిని జాతీయ జట్టుకు ఎంపిక చేయడానికి ఎదురుచూడాల్సిన అవసరం లేదు. వెంటనే అతడిని టీమిండియాలోకి తీసుకోవడం ఉత్తమం. ఇలా అయితే వైభవ్ 20 ఏళ్ల పాటు ఈ వృత్తిలో కొనసాగగలడు' అని ఇర్ఫాన్ వెల్లడించాడు

# ఎంఐపై హాఫ్ సెంచరీ మిస్.. వెక్కి వెక్కి ఏడ్చిన వైభవ్ సూర్యవంశీ

వైభవ్ సూర్యవంశీ.. ఈ 15 ఏళ్ల చిచ్చరపిడుగు క్రికెట్‌లో సంచనాలు సృష్టిస్తున్నాడు. బౌలర్లు ఎవరైనా తన బ్యాట్‌తో పరుగుల వరద పారిస్తున్నాడు. ఐపీఎల్ 2026లోనూ వైభవ్ మేనియా కొనసాగుతోంది. తాజాగా రాజస్థాన్ రాయల్స్-ముంబై ఇండియన్స్ మధ్య మంగళవారం మ్యాచ్ జరిగింది. వర్షం కారణంగా 11 ఓవర్లకు ఈ మ్యాచ్‌ను కుదించారు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆర్ఆర్.. బీభత్సం సృష్టించింది. వైభవ్ సూర్యవంశీ యథావిధిగా చెలరేగిపోయాడు. కేవలం 14 బంతుల్లోనే 39 పరుగులు చేశాడు. ఏకంగా ఐదు సిక్సర్లు, ఒక ఫోర్ బాది సంచలన ఇన్నింగ్స్ ఆడాడు.అయితే వైభవ్ సూర్యవంశీకి సంబంధించి ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దూకుడుగా ఆడుతున్న వైభవ్ సూర్యవంశీని శార్దూల్ ఠాకూర్ పెవిలియన్‌కు పంపాడు. ఓ భారీ షాట్‌కు ప్రయత్నించి లాంగాన్‌లో తిలక్ వర్మకు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అప్పటికి చేయాల్సిన విధ్వంసం అంతా చేసేసిన వైభవ్.. చిరునవ్వుకు బదులు కన్నీళ్లతో మైదానాన్ని వీడాడు. హాఫ్ సెంచరీ మిస్ అయిందన్న బాధతో డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లేటప్పుడు వెక్కి వెక్కి ఏడ్చాడు. డగౌట్‌లో కూడా చాలా సేపటి వరకు నిరాశగానే కనిపించాడు. జట్టు కోసం మరిన్ని పరుగులు చేయలేకపోయానని బాధపడటం వైభవ్ క్రీడాస్ఫూర్తికి అద్దం పడుతోంది.






# అట్లీ, అల్లు అర్జున్ మూవీ పోస్టర్ విడుదల

అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. 'ఎఎ22ఎక్స్ 6'గా ఇది ప్రచారంలో ఉంది. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను చిత్రబృందం పంచుకుంది. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం దీని టైటిల్‌ను ప్రకటించనున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని తెలుపుతూ టీమ్ పంచుకున్న పోస్టర్ అందరిలో ఆసక్తి కలిగించింది. సాధారణంగా టైటిల్ ప్రకటన అంటే హీరో లుక్‌కు సంబంధించిన పోస్టర్‌ను పంచుకుంటారు. కానీ టీమ్ మాత్రం జంతువు పంజా ఉన్న పోస్టర్‌ను షేర్ చేసింది. దీంతో ఈ సినిమా థీమ్‌పై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అట్లీ ఏం ప్లాన్ చేస్తున్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉండే సైన్స్‌ఫిక్షన్ మూవీగా ఇది






ముస్తాబవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర మూడు కోణాల్లో సాగుతుందని సమాచారం. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగంతో పాటు... విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేస్తూ ఈ సినిమాని భారీస్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇందులో ముగ్గురు కథానాయికలు ఉన్నట్లు తెలుస్తోంది. వారిలో దీపికా పదుకొణె పేరు ఇప్పటికే ఖరారైంది.

# అవును పెళ్లయ్యింది....నలుగురు పిల్లలు

## విమర్శకులకు నటి త్రిష ఘాటు రిప్లై

కొన్ని రోజులుగా నటి త్రిష పేరు సోషల్ మీడియాలో వైరలవుతోన్న విషయం తెలిసిందే. నటుడు, టీవీకే అధినేత విజయ్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా త్రిష సినిమాలు మానేస్తున్నారని నటుడు చిత్రా లక్ష్మణన్ ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో చెప్పడం తీవ్ర చర్చకు దారితీసింది. దీనిపై ఆమె తనదైన స్టైల్‌లో కౌంటర్ ఇచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో ఈ వ్యాఖ్యలపై పరోక్షంగా స్పందించారు. అవును సినిమాలు మానేశాను. ఒక పెద్ద వ్యాపారవేత్తను పెళ్లి చేసుకొని నలుగురు పిల్లల్ని కన్నాను. మీ ఊహాగానాలకు ఇది సరిపోతుందా?. ఈరోజు మీరు వార్తలు రాసుకోవడానికి ఇది చాలా.. మరేదైనా జోడించమంటారా' అంటూ వ్యంగ్యంగా రాసుకొచ్చారు.. దీంతో ఆమె సినిమాలు మానేయనున్నారంటూ వస్తోన్న వార్తలకు చెక్ పడినట్లైంది. అసలేం జరిగిందంటే.. యూట్యూబ్ వేదికగా ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు చిత్రా లక్ష్మణన్ బదులిచ్చారు. ఇకపై సినిమాల్లో కొనసాగాలని త్రిష అనుకోవడం లేదని.. అవకాశాలనూ అందిపుచ్చుకోవడం లేదన్నారు. దీంతో ఎన్నో ఊహాగానాలు మొదలయ్యాయి. ఆమె పాలిటిక్స్‌పై ఫోకస్ పెట్టనున్నారని వార్తలు వచ్చాయి. తాజా పోస్ట్‌తో వీటికి తనదైన స్టైల్‌లో త్రిష బదులిచ్చారు. ప్రస్తుతం ఆమె సూర్య 'కరుప్పు'(తెలుగులో 'వీరభద్రుడు'), 'విశ్వంభర'లో నటిస్తున్నారు.



# ప్రభాస్‌తో ఆదిత్య ధర్ మూవీ



'ధురంధర్ 2' ఘన విజయం తర్వాత దర్శకుడు ఆదిత్య ధర్ పేరు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి, రికార్డుల సునామి సృష్టించడంతో ఆయన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. తాజా సమాచారం ప్రకారం, ఆదిత్య ధర్ ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుడుతున్నారని తెలుస్తోంది. టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీలను కలిపి పాన్ ఇండియా స్థాయిలో ఇండియన్ సినిమాను షేక్ చేసేలా ఓ మల్టీస్టారర్‌ను తెరకెక్కించాలనే ఆలోచనలో ఉన్నారట. ఆ చిత్రంలో ప్రభాస్,సూర్య కలిసి నటించబోతున్నారని బాలీవుడ్ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ హై వోల్టేజ్ మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉ ండబోతోందని టాక్. ఇద్దరు స్టార్ హీరోలు కావడంతో వారి పాత్రలకు సమాన ప్రాధాన్యం ఉండేలా పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ను దేశ విదేశాల్లోని పలు ఇంటర్నేషనల్ లొకేషన్స్‌లో షూటింగ్ ఎ÷–లాన్ చేస్తున్నారట. ప్రభాస్‌కు ఉన్న పాన్ ఇండియా మార్కెట్, సూర్యకు ఉన్న నటనా ప్రతిభ ఈ రెండు కలిస్తే బాక్సాఫీస్ వద్ద భారీ సంచలనం ఖాయం అని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామా మధ్య మంచి బ్యాలెన్స్ ఉండేలా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారట. అయితే ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ ఈ వార్తలు సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతూ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రభాస్, సూర్య కాంబినేషన్ నిజమైతే ఇది ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక క్రేజీ ప్రాజెక్ట్‌గా నిలుస్తుందని ఫ్యాన్స్ ఇప్పటికే అంచనాలు పెంచుకుంటున్నారు. ఇక అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి.






# 'ఐకాన్ స్టార్'కుఆల్ ది బెస్ట్ చెప్పిన"ఫిల్మ్‌క్రిటిక్స్ అసోసియేషన్"

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ బర్త్ డే సందర్భంగా "ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్" సభ్యులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. "రాకా" ఫస్ట్ లుక్ ను కూడా ఈసందర్భంగా అప్రిషియేట్ చేశారు. బర్త్ డే బోయ్ ను కలిసినవారిలో ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ప్రభు, అధ్యక్షులు బత్తుల ప్రసాద్, జనరల్ సెక్రటరీ సురేష్ కొండేటి, ట్రెజరర్ భరద్వాజ, వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్ లతోపాటు జాయింట్ సెక్రటరీ శ్యామ్ రావుట్ల, కార్యవర్గ సభ్యులు ధీరజ అప్పాజీ, కుమార్ తదితరులు ఉన్నారు. మీ అందర్నీ త్వరలోనే సావకాశంగా కలుస్తానని ఈ సందర్భంగా ఐకాన్ స్టార్ పేర్కొన్నారు!!






Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**